# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిద్దాం



తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | సోమవారం 25 నవంబర్ 2024 | పేజీలు-13

హైదరాబాద్

భారత దేశ చరిత్రలోనే అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ఇంత ప్రజా వ్యతిరేకత మూట గట్టుకున్న ప్రభుత్వం ఎక్కడా లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయకుండా పార్టీ మారిన వ్యక్తులను ప్రజలు క్షమించరని స్పష్టం చేశారు. ఆదివారం బంజారాహిల్స్ లోని తన నివాసంలో - మిగతా2లో

# భారత రాజ్యాంగం ద్వారానే బానిస బతుకులకు విముక్తి




**రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



మెదక్ ప్రజాజ్యోతి , నవంబర్ 24

భారత రాజ్యాంగం ద్వారా బానిస బతుకులకు విముక్తి కలిగినదని అటువంటి రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను తిప్పికొట్టాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.టిజి ఓ నేత జెల్ల సుధాకర్, దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) మెదక్ జిల్లా కమిటీ ల అధ్వర్యంలో మెదక్ ఇందిరాగాంధీ స్టేడియంలో 75 ఏళ్ళ భారత రాజ్యాంగ ఉత్సవం జరిగింది. ఈ ఉత్సవానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య హాజరై మాట్లాడుతూ కుల వివక్ష ,నేరాలకు భారత రాజ్యాంగం శిక్షలు వెస్తుందన్నారు. దేశానికి దక్షణ భారత దేశంలో రెండవ రాజధాని వుండాలని బాబాసాహెబ్ ముందు చూపుతో ప్రతిపాదన బాబాసాహెబ్ ముందు చూపు కు నిదర్శనమన్నారు. బోధించు,సమికరించు పోరాడి బానిస సంకెళ్ళ నుండి విముక్తి పొందాలన్నారు.హైకోర్టు న్యాయవాది పొన్నం దేవరాజ్ గౌడ్, మాట్లాడుతు మను అధర్మ శాస్త్రం రాజ్యాంగం గా చెలమణి అయి బహుజనులనుచదువుకు, ఉద్యోగా లకు, రాజకీయ అధికారం,సంపద లేకుండా చెసిందన్నారు. తొలి మనిషిని - మిగతా2లో

# సర్వేలో వారి పూర్తి వివరాలు సేకరించాలి

హైదరాబాద్



సమగ్ర కుటుంబ సర్వేలో డోర్ లాక్ ఉన్న వారికి, వలసలు వెళ్లిన వారి వివరాలను కూడా సేకరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఝార?ండ్ రాజధాని రాంచీ నుంచి ఉన్నతాధికారులు, కలెక్టర్లతో సమగ్ర కుటుంబ సర్వేపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృశ్య మాధ్యమ సమీక్ష నిర్వహించారు. సమగ్ర కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, డేటా ఎంట్రీ దశ చాలా ముఖ్యమైనది ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సర్వేపై ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లుకు పలు సూచనలు చేశారు. డేటా ఎంట్రీలో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సొంతూళ్లలోనే కుటుంబ వివరాలు- మిగతా2లో

## వీరశైవుడు లింగ ధారణ చేసి

# శివుని పూజించాలి

- సమాజానికి ఎప్పుడూ మా అండదండలు ఉంటాయి
- శ్రీ ష. బ్ర. 108 శివయోగి శివాచార్య స్వామి
- వీరశైవుడంటే వీరత్వానికి ప్రతీక
- 12 వ శతాబ్దంలోనే బసవేశ్వరుడు సమ సమాజం నెలకొల్పాడు
- ఆయన బాటలో నడుస్తున్న వీరశైవులు ఆదర్శనీయులు
- మహిళను ఉత్తేజ పరచాల్సిన అవసరం ఉంది
- గత ప్రభుత్వంలో 10 సంవత్సరాలు యువత ఉద్యోగాలు లేక విలువలు ఆడింది
- కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు సమచితస్థానం
- టీజిఎస్ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి
- రాష్ట్రంలో వీరశైవులు 40 లక్షల మంది ఉన్నారు



సంగారెడ్డి, నవంబర్ 24 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

వీరశైవుడు లింగ ధారణ చేసి శివుని పూజించాలని, వీరశైవ సమాజానికి ఎప్పుడూ మా అండదండలు ఉంటాయని శ్రీ ష. బ్ర. 108 శివయోగి శివాచార్య స్వామి అన్నారు వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమాజం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆదివారం సంగారెడ్డి ప్రాంతంలో గల కలబ్ గూర్ - మిగతా2లో

# వీరశైవుడు లింగ ధారణ చేసి శివుని పూజించాలి





-మొదటిపేజీ తరువాయి

మంజీరా డ్యామ్ గంగా సహిత ఉమామహేశ్వర శివాలయంలో కార్తీక వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వామివారు హాజరై ప్రసంగించారు. వీరశైవుడు అనుసరించాలని ధర్మాలను , ఆచారాలను ఆయన క్షుణ్ణంగా వివరించారు. వీరశైవులుది లింగ ధారణ సమయంలో చేసే కార్యక్రమాలు పూజా విధానం , శివ ధ్యానం తదితర అంశాల గురించి భక్తులకు వివరించారు. తాము వీరశైవుల విషయంలో సమాజం విషయంలో ఎప్పుడైనా ఎక్కడికైనా రావడానికి సిద్ధంగా ఉన్నామని హామీని ఇచ్చారు . మునుముందు జరిగే కార్యక్రమం కూడా స్వామి హాజరవుతానని అన్నారు .అనంతరం టీజీఎస్ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ వీరశైవుడంటే వీరత్వానికి ప్రతీక అని, 12 వ శతాబ్దంలోనే బసవేశ్వరుడు సమ సమాజం నెలకొల్పాడని, ఆయన బాటలో నడుస్తున్న వీరశైవులు ఆదర్శనీయులన్నారు. సమాజంలో మహిళను ఉత్తేజ పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విరుశెవులు అంటే శివుని పూజించే వారు కావున వారు నిర్మల మనసుతో ఉంటారన్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 టీజీఎస్సంవత్సరాలు యువత ఉద్యోగాలు లేక విలువలు ఆడారని, కాంగ్రెస్ వచ్చిన యువతకు ఉద్యోగాలు ఇచ్చి ఉద్యోగాల భర్తీ చేయడం జరిగిందని అభివర్ణించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు సముచితస్థానం కల్పించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందన్నారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వీరుశైవులకు 4% కల్పించడమే కాకుండా బీసీలలో కలపడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో నే అందరికీ మేలు జరుగుతుందన్నారు. తాను ఎప్పుడైనా వీరి శైలుకు అండగా నిలుస్తానని ఆమె హామీ ఇచ్చారు. అనంతరం వీరశైలింగాయతి లింగ బలిజ రాష్ట్ర అధ్యక్షులు సంగమేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వీరశైవులు 40 లక్షల మంది ఉన్నారని, అందరూ ఏకం చేయమనే తమ సమాజం ఉద్దేశం అన్నారు. నేడు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగడం అన్న తర్వాత ఇంకా సంఖ్య పెరుగుతుందని అన్నారు. సమాజాన్ని ఏర్పడిన తర్వాత ఎన్నో ఆదర్శమైన కార్యక్రమాలు చేపట్టామన్నారు . దాంతో వీరశైవులకు ఎంతో మేలు జరిగిందన్నారు . జిల్లాలో సమాజం చేపట్టబోయే ప్రతి కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు అండదండలు ఉంటాయి అన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కార్తీక వనభోజనాలతో అందరి వీరశైవులతో కలిసే అవకాశం కలిగిందన్నారు . ప్రతి వీరశైవుడు తమ సమాజం గురించి ఆలోచించాలని తద్వారా ప్రభుత్వానికి తమ ఉనికిని చాటుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు కార్పొరేషన్ కావాలని అడిగిన వెంటనే 50 కోట్ల రూపాయలు శాంక్షన్ చేసి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగా అనే ధన్యవాదాలు తెలిపారు. ఇంకా వీర సమాజం తమ ఉనికిని చాటుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు . కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేసిన జిల్లా కమిటీని ఆయన అభినందించారు . వీరశైవ లింగాత్ లింగ బలిజ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ పాటిల్ ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ధనుంజయ, గోవురాజు , మధు శేఖర్, అశోక్, శివకుమార్ , సంగమేశ్వర్, వీరేశం, వీరశైవ లింగాయత్ లింగ బలిజ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర మహిళా నాయకులు జిల్లా మహిళా నాయకులు తదితరులు వీరశైవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిద్దాం..

-మొదటిపేజీ తరువాయి

జగిత్యాల నియోజకవర్గ నాయకులతో ఆమె సమావేశమయ్యారు. సోమవారం ఉదయం 11 గంటలకు కులగణన కమిషన్‌కు నివేదిక అందజేయనున్నారు. ఈ నేపథ్యంలో, బీసీ సంఘాల నాయకులతోనూ ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు.

**జగిత్యాలతో ఆత్మీయ అనుబంధం**

జగిత్యాలకు, నాకు ఆత్మయ అనుబంధం ఉందని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. 2014 లో నిజామాబాద్ ఎంపీగా తాను గెలిచినా, జగిత్యాల ఎమ్మెల్యేగా సంజయ్ కుమార్ ఓడిపోయారని, కానీ పార్టీలకతీతంగా, వచ్చిన తెలంగాణను అభివృద్ధి చేసుకువాలని, కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నా, అభివృద్ధిలో జగిత్యాల వెనకబడొద్దనే ఆదేశాలను కేసీఆర్ ఇచ్చారని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పడగానే చిన్న జిల్లాలు ఏర్పాటు చేసుకోవాలి. చిన్న జిల్లాల ద్వారానే ఎక్కువ అభివృద్ధి జరుగుతుంది, గ్రామాల్లో ఉన్న ప్రతి పేద వ్యక్తికి కూడా తెలంగాణ సాధించిన ఫలితం అందుతుందని కేసీఆర్ తెలంగాణ ఉద్యమం రోజుల్లోనే చెప్పేవారు. తెలంగాణ ఏర్పడిన తరువాత కేసీఆర్, జగిత్యాల జిల్లాను ఏర్పాటు చేయడంతో పాటు, హైదరాబాద్ తరువాత ఎక్కువ సంఖ్యలో, 4,500 డబుల్ బెడ్ రూం ఇండ్లు జగిత్యాలకే కేటాయించి ప్రత్యేక శ్రద్ధ చూపెట్టారు%–% అని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

**నాయకులు పార్టీ మారినా.. పార్టీతోనే కార్యకర్తలు**

ప్రస్తుతం పార్టీ మారిన ఎమ్మెల్యే సంజయ్, అప్పుడు ఎమ్మెల్యే కాకపోయినా, పార్టీ ప్రతి కార్యక్రమంలో వేదిక పైకి తీసుకొచ్చి, కాబోయే ఎమ్మెల్యే అంటూ ఐదేండ్ల పాటు ప్రతి గ్రామంలో చెప్పామని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఓడిపోయినా వదిలేయకుండా గౌరవంగా చూసుకుంటామనే సందేశం ఇచ్చిన సభ్యత గల పార్టీ బీఆర్ఎస్ అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆనాడు జగిత్యాల ఎమ్మెల్యేగా ఉన్న జీవన్ రెడ్డి ఎన్ని ఆకృత్యాలు, ఆఘాయిత్యాలు చేసినా, బీఆర్ఎస్ కార్యకర్తలంతా ముందుండి కొట్లాడారు కాబట్టే, జగిత్యాలలో గులాబీ జెండా ఎగిరిందని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. నాయకులు పార్టీలు మారినా, కార్యకర్తలు పార్టీలోనే ఉంటారని చెప్పడానికి మంచి ఉదాహరణ జగిత్యాల నియోజకవర్గం అని ఆమె పేర్కొన్నారు.

పార్టీ మారిన వ్యక్తులను ప్రజలు క్షమించరు

ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీకి మారిపోయినప్పుడు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వెళ్తే అర్థముండేదని, కానీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా గోడ మీద పిల్లిలాగ ఉండటం తల్లి పాలు తాగి రొమ్ము గుద్దడం లాంటిదని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. అలాంటి వ్యక్తులను ప్రజలు క్షమించరని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేసారు. ఎమ్మెల్యే పదవిని అడ్డు పెట్టుకోవడం పిరికితనమని, అలాంటి నాయకులు బీఆర్ఎస్ కు అవసరం లేదని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేసారు. గులాబీ జెండా అంటేనే గుండె ధైర్యం, గులాబీ జెండా అంటేనే ఉద్యమ పిడికిలి అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. పిరికివాళ్లు, పదవుల వ్యామోహం ఉన్న వాళ్లు బీఆర్ఎస్ పార్టీకి అవసరం లేదన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని, పార్టీ నుండి కార్యకర్తలకు, స్థానిక నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎమ్మెల్సీ కవిత భరోసానిచ్చారు.

## భారత రాజ్యాంగం ద్వారానే బానిస బతుకులకు విముక్తి



-మొదటిపేజీ తరువాయి

మనిషిగా చూడ నిరాకరించిందన్నారు.డాక్టర్ బిఅర్ .అంబేద్క ర్ అందించి న భారత రాజ్యాంగం వల్ల విద్య,ఉద్యోగాలు ,సంపద లు వచ్చాయన్నారు. టిఎన్ జి ఓ సంఘం జిల్లా అధ్యక్షుడు నరేందర్, మాట్లాడు తూ భారత నేటికి కుల,మత వివక్షలు కొనసాగుతున్నా యన్నారు. నిద్రలో వున్న బిసిలు మెల్కొని రాజకీయ అధికారాన్ని సాధించుకొవాలన్నారు.బ్రిటిష్ ప్రభుత్వం తర్వాత బిసి ల కుల గణన జరపలెదన్నారు. ప్రస్తుతం జరుపుతున్న కులగణన ద్వారా మనమెంత మందిమొ జనాభా లెక్కలు బయటకు వస్తాయన్నారు.బిసిలకు విద్య,ఉద్యోగా లలో మాత్రమే రిజర్వేషన్ లు అమలవుతున్నాయని చట్ట సభలలో రిజర్వేషన్ లు లేవన్నారు.ఇడబ్లు ఎస్ రిజర్వేషన్ పేరుతో అధిపత్య కులాలు ఎస్సీ ఎస్టీ, బిసి ల ఉద్యోగాలను దొచుకుంటున్నారన్నారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిందన్నారు.భారత రాజ్యంగం వెలుగులో సమసమజా నిర్మాణానికి పునాదులు వెయాలన్నారు.డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, మాట్లాడు తు స్వేచ్ఛ,సమానత్వం సొదరభావం ,సామాజిక,ఆర్ధిక,రాజకీయ న్యాయన్ని భారత రాజ్యంగం అందించిందన్నారు. కొట్లాది మంది అణగారిన వర్గాల జివితాల్లో వెలుగులు నింపిన 75 ఏళ్ల భారత రాజ్యాంగ ఉత్సవాన్ని పండుగుల నిర్వహించాలన్నారు.రాజ్యాంగ దినొత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బి.అర్.అంబెద్కర్ కాంస్య విగ్రహ కమిటి అధ్యక్షులు గంగాధర్,బహుజన నాయకులు రాచకొండ వెంకన్న,గౌడ సంఘం నాయకులు బాల్ రాజ్ గౌడ్,తెలంగాణ సాంఘిక గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి, గిరిజన గురుకుల విద్యాలయం ఉపాధ్యాయయరాలు అర్చన కులకర్ణ,డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజివ్,జిల్లా కార్యదర్శి దయా సాగర్,వివిధ సంఘాల నేతలు అహ్మద్,బ్యాగరి వేణు,గరుగుల శ్రీ నివాస్,న్యాయవాది సిద్దిరాములు విశ్రాంత ఉపాధ్యాయులు రాధకిషన్,మానయ్య,కుంట బాల్ రాజు, నాగరాజు,నాంపల్లి, బొట్టు నర్సింగ్ రావు,నిజాంపేట మాజీ ఉప సర్పంచ్ బాబు,నాయక్ తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.అర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి వెలిగించారు. ఎస్టీ గురుకుల విద్యార్థినిలు సానియా,శ్రీ లత లు రాజ్యాంగ పిఠికను ప్రతిజ్ఞ చెయించారు.ఎస్సీ గురుకుల విద్యార్థిని బార్గవి వార్తలు చదివారు. రాజ్యాంగం పై నిర్వహించిన వ్యాస ,క్విజ్ పోటిల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.మెదక్ జిల్లా కేంద్రం లో అంబేద్కర్ భవనానికి ఎకరం స్థలం కేటాయించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు జెల్ల సుధాకర్, గంగన్న,నరేందర్,బొందుగుల నాగరాజు లు వినతి పత్రం సమర్పించారు. కళాకారుడు మధు అంబేద్కర్ ను స్మరిస్తూ పాటలు పాడారు.

## సమగ్ర కుటుంబ సర్వేలో వారి పూర్తి వివరాలు సేకరించాలి’

-మొదటిపేజీ తరువాయి

వెల్లడిస్తాం – ఎన్యూమరేటర్లకు చుక్కలు చూపిస్తున్న జనాలు

ఫోన్ కాల్ చేసి సమాచారం ఇవ్వాలి : సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది అందుకు వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమబద్ధకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని

## అంత్యక్రియల కోసం 5వేల ఆర్థిక సాయం

**-ఆపద్బాంధవుడిలా ఆర్సీ గౌడ్**



**తాండూర్ నవంబర్ 24 ప్రజా జ్యోతి:**

తాండూరు మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన కే. పార్వతమ్మ అనే మహిళా మృతిచెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ తాండూర్ మండల బీ.సి సెల్ అధ్యక్షుడు ఆర్.సి గౌడ్ (ఆర్ చంద్ర శేఖర్ గౌడ్)గుర్తురాలి కుటుంబానికి రూ 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం కోసం నిర్ణయి ంచుకున్నాడు.అంతే వార్డ్ కోడ్ యువసేన సభ్యులతో కలిసి మృతురాలి కుటుంబానికి వెళ్లిన ఆర్సీ గౌడ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేసీ ఓదార్చారు.పార్వతమ్మ అంత్యక్రియల కోసం తన వంతుగా రూ 5000 వేల రూపాయలు అందించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుఃఖంలో ఉన్న కుటుంబాలను ఓదార్చి తన వంతు సహాయం అందించాలనే ఆలోచన కలగడం నాకు దేవుడు ఇచ్చిన వరమన్నారు. ఇట్టి కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామ పెద్దలు, యువ నాయకులు ఆర్ సీ గౌడ్ యువసేన సభ్యులు ఉన్నారు.

## శివమహా పడిపూజ కార్యక్రమం



**రేగోడ్ ప్రజా జ్యోతి:**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్ణకోటి రాములు ముదిరాజ్ గృహమును శివ మహ పడిపూజశివ స్వాములు, అయ్యప్ప స్వాములు,హాజరైన మండల నాయకులు రేగోడ్ మండల కేంద్రంలో శివమహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ప్రతి ఒక్కరు దైవ చింతన ధర్మానికి కట్టుబడి ఉండాలని గురుస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు చోటు మియాా, యువ నాయకులు చక్రపాణి,మాజీ జెడ్పిటిసి రాజేందర్ పాటిల్, పోలీస్ కృష్ణ , కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో రద్దీ నెల కొన్న శ్రీ నల్ల పోచమ్మ ఆలయం

**కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 24**

మెదక్ జిల్లా కౌడిపల్లి మండల పరిధిలో ని తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్లపోచమ్మ ఆలయం ఆదివారం రోజున భక్తులతో రద్దీ నెలకొంది వందలాదిగా భక్తులు సుదూర ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం నూతన వస్తువులు సమర్పించారు భక్తులకు ఆలయ పూజారి శివప్ప రాజేష్ శర్మ తీర్థప్రసాదాలు అందించారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఈవో రంగారావు జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు ఉన్నారు

# వనపర్తి జిల్లా వాసికి డాక్టరేటు..

**- సామాజిక చైతన్యానికి విద్య ఒక ఆయుధమని నమ్మాను**

**- డాక్టరేట్ పొందడం ఎంతో ఆనందంగా ఉంది**

**- డా,, చిట్టి రాజుల యాదగిరి**



**వనపర్తి, నవంబర్ 24 (ప్రజా జ్యోతి):**

సామాజిక చైతన్యంఅనేది విద్య వల్లనే జరుగుతుందని, సమాజాన్ని చైతన్య పరచాలంటే విద్య ఒక ఆయుధంలా పనిచేస్తుందని, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ సంపాదించిన చిట్టి రాజుల యాదగిరి అన్నారు. వనపర్తి జిల్లా, గోపాల్ పేట మండలం, ఏదుట్ల గ్రామానికి చెందిన చిట్టిరాజుల యాదగిరి ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ను రాజనీతి శాస్త్ర విభాగంలో తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి కార్యాచరణ కమిటీల పాత్ర,హైదరాబాద్ జిల్లాలో అధ్యయనం పై ప్రొఫెసర్ నాయుడు అశోక్ పర్యవేక్షణలో పరిశోధనను పూర్తి చేశానని, ప్రస్తుతం డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తూ, తనను ప్రోత్సహించి సహకారం అందించిన తమ తల్లిదండ్రులకు, అన్నయ్యలకు కృతజ్ఞతలు తెలియజేశారు. వనపర్తి జిల్లా, ప్రాంతానికి చెందిన వ్యక్తి ఉన్నత చదువులు చదివి పరిశోధన పూర్తి చేయడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందని మిత్రులు శ్రేయోభిలాషులు,శుభాకాంక్షలు తెలియజేస్తున్నారని తనకు తెలిసిన విద్యను పదిమంది పేద విద్యార్థులకు పంచుతానని వీలైనంత ఎక్కువ మందిని చైతన్యపురుస్తానని అన్నారు.

# కలెక్టర్ కి వినతి పత్రం అందించిన టియు డబ్ల్యు జెయు నాయకులు

**- అక్రెడేషన్ కార్డ్ కి సంబంధించిన హైకోర్టు ఇచ్చిన తీర్పుని అమలు చేయాలి టియు డబ్ల్యు జెయు నాయకుల డిమాండ్**



**జహీరాబాద్, నవంబర్ 24( ప్రజా జ్యోతి న్యూస్ )**

తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి కి తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రం సమర్పించడానికి గల ముఖ్య ఉద్దేశం ఏమిటి అంటే తెలంగాణ రాష్ట్రంలో రోజు రోజుకీ జర్నలిస్టులకు అన్యాయం జరుగు తున్న విషయం తెలిసిందే అందుకోసం తెలంగాణ హైకోర్టు జర్నలిస్టులకు సంబంధించిన అక్రెడేషన్ మండల్ పరిధిలో ఉన్న రిపోర్టర్లకు కూడా ఇవ్వాలి ఉర్దూ రిపోర్టర్లకు కూడా సమాన హక్కు కల్పించాలి అని ఇచ్చిన తీర్పుని అమలు చేయాలని శనివారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ కరీముద్దీన్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రోజు రోజుకు జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి మరియు అన్యాయం చేస్తుంది అని పేర్కొన్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా మీడియా అకాడమీ చైర్మన్, సంబంధించిన అధికారులకు ఇప్పుడు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి కూడా హైకోర్టు ఇచ్చిన తీర్పుని అమలు చేస్తూ ఉర్దూ రిపోర్టర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఎందుకు సంబంధించిన అధికారులు కూడా అనుకూలంగా స్పందించి త్వరలో దీని పై చర్చించి సంబంధించిన అధికారులతో మాట్లాడి హైకోర్టు ఇచ్చిన తీర్పుని అమలు చేకూర్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో షేక్ అయోగ్ ప్రధాన కార్యదర్శి తెలంగాణ స్టేట్ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్, జిల్లా యూనియన్ సభ్యులు మహమ్మద్ ఘౌసోయిద్దీన్ నిజామి ప్రతినిధి ఏతేమాద్ పేపర్, వసీం గౌరి ప్రతినిధి సియాసత్, మొహమ్మద్ సలీం ప్రతినిధి సహాఫీ దక్కన్, మహమ్మద్ మాజీద్ రాష్ట్ర సహారా మహమ్మద్ ఫయాజ్, మహమ్మద్ జఫర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**- మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి**

**తొగుట నవంబర్24 (ప్రజా జ్యోతి ):**

ఆపదలో అండగా నిలుస్తూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ముందుకు సాగుతున్నారని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. సీఎం సహాయనిధి ద్వారా మండలంలోని వెంకట్రావుపేట కు చెందిన పాత్కుల మహిపాల్ కు రూ. 9000, మల్లవ్వ కు రూ. 15000 మంజూరు కాగా వారికి అందించారు. ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ భరోసా ఇస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు బండారు స్వామి గౌడ్, పిట్ల వెంకటయ్య, పులిగారి లక్ష్మణ్, ఈదుగాళ్ల పర్శరాములు, నాగయ్య, జహంగీర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేసిన మంత్రి కొండా సురేఖ

**– దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

**తొగుట నవంబర్24( ప్రజా జ్యోతి ) :**

మండలంలోని తుక్కపూర్, గుడికందుల గ్రామాలకు 30 లక్షల చొప్పున 55 లక్షలు రూపాయలు సీసీ రోడ్లకు నిధుల మంజూరుకై కృషి చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి లకు ఆ గ్రామ నేతలు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు, గాంధరి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, కుంభం బాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్య, గ్రామకమిటి అధ్యక్షుడు బర్రెకల స్వామి, నాయకులు చిక్కుడు ఉప్పలయ్య, గోపాల్,



భాస్కర్, కర్ణాకర్, శ్రీకాంత్, భాస్కర్ రెడ్డి, రాంరెడ్డి, నాగరాజ్, జక్కని కర్ణకార్ బోయిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

**– బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ శర్మ**

**– వెంకటేశ్వర నర్సింగ్ హెూమ్, కాంటినెంటల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం**

**చిన్నకోడూరు, నవంబర్ 24( ప్రజా జ్యోతి):**

గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి పేదలకు సేవచేయడం అభినందనీయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ శర్మ అన్నారు. ఆదివారం మండల పరిధి చంద్లాపూర్ లో వెంకటేశ్వర నర్సింగ్ హెూమ్, కాంటినెంటల్ ఆస్పత్రి వారి సహకారంతో యాళ్ల లింగారెడ్డి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ. ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వైద్య శిబిరానికి అపూర్వ స్పందన వచ్చింది. ఉచిత వైద్య శిబిరంలో 2డీఈకే, ఫ్యాబ్రోస్కాన్, ఈసీజీ, షుగర్, బీపీ, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించినట్లు జనరల్ ఫిజిషియన్ యంసాని సందీప్, మహిళ సర్జన్ యంసాని



మౌనిక, కార్డియాల జిస్ట్ డా. మెరుగు మాల వంశీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సూర గోని రవి,మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ విద్యార్థుల హాస్టల్ అధ్వానం





**–పెచ్చులూడిన స్లాబ్ పర్రెలుపడ్డ గోడలు**

**–చినిగిన దోమతెరలుపలిగిన బాత్ రూం డోర్లు**

**–నెలలు గడుస్తున్న తినే ప్లేట్లు,త్రాగే గ్లాసులు లేని పరిస్థితి**

**–డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**

**రాయపోల్ నవంబర్ 24 ప్రజా జ్యోతి**

ఎస్టీ విద్యార్థుల హాస్టల్ సమసస్యలు పరిష్కారంలో నిర్లక్ష్య,వివక్ష వైఖరి విడాలని ఆదివారం గజ్వేల్ ఎస్టీ హాస్టల్ కు వెళ్ళిన సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్టీ హాస్టల్ స్లాబ్ పెచ్చులూడంతో ఎప్పుడు వర్షం వచ్చిన పెచ్చులు మిదపడుతాయోనని వనుకుతూ నిద్రపోవల్సిన పరిస్థితి,దోమతెరలు లేక కిటికీలోంచి విషపురుగులు వచ్చి మలేరియా, డేంగ్యూవంటి ప్రాణాంతక వ్యాదులు వచ్చే ప్రమాద ముందన్నారు. గత ఆరేడు సంవత్సరాలుగా విద్యర్థుల తరగతులు మారుతున్న ట్రంకు పెట్టలు మాత్రం మారక విరిగిన పెట్టలతో సర్దుకుంటున్న విద్యార్థులు, ప్రహరి గోడలేక పందులు,కుక్కలు,విష స్పర్పాలు స్వైరా విహరం చేస్తున్న పరిస్తుందన్నారు.విరిగిన బాత్ రూం డోర్లతో విద్యార్థులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఒక వైపు రాష్ట్రంలో వాంకిడి గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్ తో అనారోగ్యం పాలైన విద్యార్థిని 25 రోజులుగా నిమ్స్ ఆస్పత్రిలో వెంటిలేటర్ పై కొట్టు మిట్టాడుతున్న పరిస్థితి,నల్లగొండ జిల్లాలో పాము కాటుకు గురై ఆసుపత్రిలో చికిత్సపొందున్న తీరునారయణపేట్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ 50 మంది బెడ్డిక్కిన వైనం కనిపిస్తున్న ఈ ఎస్టీ హాస్టల్ సమస్య పరిష్కరించడంలో నిర్లక్ష్యమెందుకో అర్థంకాని పరిస్థితిఈ సమస్యలపై గతంలో స్థానికి తశీల్దార్ కు ,ప్రజావాణిలో కాలెక్టర్ కార్యలయంలో పిర్యాదుచేసిన పరిష్కారం కాక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వేంటనే అధికార యంత్రాంగం స్పందించి హాస్టల్ సమస్యలను పరిష్కారించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# హనుమాన్ దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం





**కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 24**

మండలం పరిధిలోకి సలబత్ పూర్ పంచాయతీ పరిధిలో కొత్తపల్లి గ్రామములోని స్థానిక హనుమాన్ మందిరములో కార్తీక మాసం సందర్భంగా ఇస్లావత్ రవీందర్ నాయక్ దంపతుల ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతములు, ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ ఆ భగవంతుని దయ వల్ల అందరూ బాగుండాలని వేడుకోవడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు తాండవాసులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో దంపతుల ఆత్మహత్య



**యాలాల్ నవంబర్ 24 ప్రజా జ్యోతి**

అప్పులు, ఆర్థిక భారం మోయలేక ఓ రైతు దంపతులు పురుగుల మందు సేవించి బలవన్మరణానికి పాల్పడ్డ సంఘటన ఆదివారం మండలం నాగసముందర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంభీకులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మాసుల యాదప్ప(42), భార్య మాసుల జ్యోతి(38) వ్యవసాయ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి కూతురు శ్రీలత(20), కుమారుడు సందీప్(12)లు ఉన్నారు. గత రెండేళ్ల క్రితం అప్పులు చేసి కూతురు వివాహం జరిపించారు. మరోవైపు వ్యవసాయం కోసం కొంత అప్పులు చేశారు. అప్పుల బాధ, ఆర్థిక భారాలు మోయలేక మనోవేధనకు గురయ్యారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం గుర్తుతెలియని పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డారు. గమనించిన స్థానికులు తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే వారు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న యాలాల పోలీసులు కూతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుతున్నట్లు తెలిపారు. ఈ సంఘటన గ్రామంలో తీవ్ర విషాదం నింపింది.

## నేడు రామాలయంలో శివపార్వతుల కళ్యాణం

నాగర్ కర్నూల్,నవంబర్ 24(ప్రజా జ్యోతి)



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ లోని శ్రీ సీతారామ స్వామి ఆలయంలో కార్తీకమాస చివరి సోమవారాన్ని పురస్కరించుకుని నేడు శివ పార్వతుల కళ్యాణాన్ని నిర్వహి స్తున్నట్లుఆలయ అర్చకులు వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. సోమవారం సాయంత్రం 5:30 ని లకు భక్తులచే సామూహిక విష్ణు సహ స్రనామ పారాయణ పఠనం, 6:15 నిమిషాలకు కార్తీక సామూహిక దీపారాధనలు 6:30 నిలకు ఆకాశ దీపోత్సవం, శివ పార్వతుల కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అసక్తి కల భక్తులు తమ ఇంటి నుండి స్వామి, అమ్మ వారికి వస్త్రాలు తలంబ్రాలు తీసుకుని రావాలని, కళ్యాణ్ ఉత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపాకటాక్షాల పాత్రులు కావాలని ఆయన కోరారు.

## చెన్నకేశవ ఆలయంలో కార్తీక పూజలు



నాగర్ కర్నూల్,నవంబర్ 24 (ప్రజా జ్యోతి)

బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డమాన్ గ్రామంలో గల శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో భక్తులచే కార్తిక పూజలు జరుగుతున్నట్లు ఆలయ అర్చకులు కేశవాచార్యులు తెలిపారు. ప్రత్యేకంగా అష్టోత్తర శతనామాలతో పూజలు, అశ్వవాహనం మీద స్వామి వారి అశ్వవాహన సేవ ప్రతిరోజు భక్తులు నిర్వహిస్తున్నారని, భక్తులందరూ స్వామివారికి భజనలు మంగళ హారతులు నిర్వహి స్తున్నారని అన్నారు. ఆంజనేయస్వామికి సింధూర లేపనం తమలపత్ర ఆకు పూజ మన్యూ సూక్త విధానేనా నిర్వహిస్తున్నరని ఆయన కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు పాసల్గొంటున్నారు.

## ఆటోను ఢీకొట్టిన కారు...ఆరుగురికి తీవ్ర గాయాలు

నర్సాపూర్(ప్రజాజ్యోతి)

మహేంద్ర జీటో ఆటోను కారు ఢీ కొన్న ఘటనలో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు.ఈ ప్రమాదం నర్సాపూర్ పట్టణం జాతీయ రహదారి పై ఆదివారం ఉదయం జరిగింది. హైదరాబాదులోనీ మూసాపేట్ కి చెందిన 12 మంది మెదక్ జిల్లా సమీపంలోని శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని మాత దర్శనానికి కుటుంబంతో ఆటోలో ప్రయాణిస్తున్నారు.ఈ క్రమంలో హైదరాబాద్ నుండి అతివేగంగా వస్తున్న టీఎస్ 16 ఇవి 0006 కారు ఆటోను బలంగా ఢీ కొట్టింది.దీంతో ఆటోలో ఉన్న 12 మందిలో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి.స్థానికుల సహాయంతో క్షతగాత్రులను మెరుగైన చికిత్స నిమిత్తం సూరారం లోని మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ ఎంపీలు...

**-పార్లమెంటు సమావేశాల్లో తెలంగాణ ప్రజలకు న్యాయం చేయాలి**

**-ప్రాణహిత-చేవెళ్ల (కాళేశ్వరం) పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల, నారాయణపేట**

**- కోడంగల్ ఎత్తిపోతల పథకాలకు జాతీయ హెూదా కల్పించాలి**

**- వికారాబాద్-కృష్ణ రైల్వే లైను పనులు త్వరగా పూర్తి చేయాలి**

**- వికారాబాద్ జిల్లా, టీజేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్**

పరిగి, నవంబర్ 24 (ప్రజాజ్యోతి):

పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో తెలంగాణ ఆక్ట్-2014 పూర్తిస్థాయిలో అమలుకు అలాగే సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టాలని వికారాబాద్ జిల్లా, టీజేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పించినట్టుగా తెలంగాణలో ప్రాణహిత-చేవెళ్ల (కాళేశ్వరం) పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల, నారాయణపేట- కోడంగల్ ఎత్తిపోతల పథకాలకి జాతీయ హెూదా కల్పించి త్వరితగతిన పూర్తయ్యేందుకు చర్యలు చేపట్టి తెలంగాణ ప్రజలకు న్యాయం చేయాలని ముకుంద నాగేశ్వర్ ఆదివారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణలో విద్యాభివృద్ధి కొరకు ఐఐయం ఏర్పాటు చేయడంతో



పాటుగా మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా ఖమ్మంలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా నేషనల్ హైవేస్ ఏర్పాటులో భాగంగా హైదరాబాద్ నుంచి మన్నెగూడ బీజాపూర్ వరకు త్వరితతగతిన పూర్తి చేయండని తెలిపారు. తెలంగాణలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు రైల్వే కమ్యూనికేషన్ అభివృద్ధిలో భాగంగా వికారాబాద్-కృష్ణ రైల్వే లైను పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. శీతాకాలంలో కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలన్నింటినీ సజావుగా నిర్వహించడానికి కేంద్ర సంస్థలైనటువంటి పార్లమెంటు, సచివాలయం, సుప్రీంకోర్టు, ఇతర సంస్థలను హైదరాబాదులో వెయ్యి ఎకరాలలో ఏర్పాటు చేసి పరిపాలనా వ్యవస్థను దక్షిణ భారతదేశ ప్రజలకు కూడా అందుబాటులో ఉండే విధంగా చేయాలని కోరుతున్నాం అన్నారు. 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంలో పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని బలోపేతం చేసి పార్టీ మారిన వెంటనే పదవి పోయే విధంగా చర్యలు చేపట్టి, ఆరు నెలల్లోపు తిరిగి ఎన్నికలు నిర్వహించే విధంగా చట్టం చేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిందిగా ముకుంద నాగేశ్వర్ పేర్కొన్నారు.

# దామగుండంలో ఘనంగా కార్తీక వనభోజనాలు





పరిగి, నవంబర్ 24 (ప్రజాజ్యోతి):

ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆనందం, ఆరోగ్యంగా ఉండాలనే సందేశాన్ని వనభోజనాలు మనకు చెబుతున్నాయని దేశ సంస్కృతి సంప్రదాయాలను, హైందవ ధర్మ మార్గాన్ని అనుసరించి పూర్వీకుల నుండి ఎన్నో పర్వదినాలను జరుపుకుంటున్నామని ఇందులో భాగంగానే కార్తీక మాసంలో వనభోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని జంగమ గురువులు మడపతి. కాశీనాథ్, వీరేశలింగం, వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం మండల అధ్యక్షుడు చంద్రయ్య, ఉపాధ్యాయుడు గుండుమళ్ళ బిచ్చిలింగం, బద్రిగారి శేఖర్, జి.రాజేశ్వర్ అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం పూడూరు మండల శివారు లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం దామగుండం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా కుల్కచర్ల మండల వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వన భోజనాల కార్యక్రమంలో భాగంగా ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, దీపారాధన చేశారు. మహిళలు చిన్నారులు ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకున్నారు. అనంతరం అంతా కలిసి ఆలయ ప్రాంగణంలో సహపంక్తిగా వనభోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మండల పరిధిలోని ఆయా గ్రామాల వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం సభ్యులు కూర శేఖర్, వినోద్ కుమార్, మణికంఠ కుమార్, దుగ్గి. వీరేంద్ర, గాజుల రమేష్, మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

# రైతులు మోసపోవద్దు చివరి గింజ వరకు కొంటాం

**-పిఎసిఎస్ చైర్మన్ కనకం మొదలయ్య**

**-డిసిసి ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి**



కుల్కచర్ల నవంబర్ 24 ప్రజా జ్యోతి

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల గురించి చివరి గింజ వరకు కొంటామని దళారుల చేతుల్లో మోసపోవద్దని పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసని భీమ్ రెడ్డి అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని తిరుమలపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బి ఎస్ ఆంజనేయులుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిట్టుబాటు ధర రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని సన్న వడ్లకు అదనంగా క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ గా అందిస్తుందని వారు తెలిపారు. దళారులను నమ్మి మోసపోవద్దని వారు అధిక కమిషన్ వసూలు చేసి రైతులను మోసం చేస్తారని రైతులు ఈ విషయాన్ని గమనించి ప్రభుత్వం నిర్దేశించిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి గిట్టుబాటు ధర పొందాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ మాజీ అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్ మాజీ ఎంపిటిసి చెలిమిళ్ళ ఆనందం మాజీ సర్పంచ్ చిన్నయ్య ఉపసర్పంచ్ కుమ్మరి వెంకటయ్య మహేశ్వరం ప్రసాద్ మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ భూపాల్ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది





**-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**

**-డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి**

**-సమగ్ర సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి**

**మెదక్ (ప్రజాజ్యోతి , నవంబర్ -24**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జారండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధరీకరించు కోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టికి సాధించిందని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మెదక్ జిల్లా నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ సి.పి.ఓ. బద్రినాథ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర దొంగలను పట్టుకొని రిమాండ్ కు తరలించిన పోలీసులు

**-పోలీస్ సిబ్బందిని అభినందించిన ఏసిపి పురుషోత్తం రెడ్డి**

**రాయపోల్ నవంబర్ 24 (ప్రజా జ్యోతి**




అంతరాష్ట్ర దొంగల ముఠాను రాయపోల్ పోలీసులు చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ తరలించడం జరిగిందని గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆదివారం రాయపోల్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ పోలీసులు రామారం గ్రామ శివారులో ఉదయం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నలుగురు వ్యక్తులు కారులో వచ్చి అనుమానాస్పదంగా తిరుగుతుండగా వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టగా గ్రామాలకు దూరంగా వ్యవసాయ పొలాలు, రోడ్డు పక్కన ఉండే ట్రాన్స్ఫార్మర్ల నుంచి కాయిల్స్, ఆయిల్ దొంగతనం చేస్తారని నేరాలు ఒప్పుకోవడం జరిగింది. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టగా నిందితులు గతంలో బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు నేరాలు, గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు నేరాలు, రాయపోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు నేరాలు, కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు నేరాలు, జగదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు నేరాలు, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు నేరాలు, కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక నేరం, ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక నేరం నమోదయ్యాయి. ట్రాన్స్ ఫార్మర్ ధ్వంసం చేయడానికి గడ్డపార, పానాలు వారి కారులో లభించాయి. ఈ నలుగురు నిందితులపై గతంలో చేగుంట మండలం మైసపేట గ్రామ శివారులో ఉన్న చైతన్య ఇండస్ట్రీస్ వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ కాయిల్స్ దొంగతనం చేసిన కేసులో చేగుంట పోలీసులు అక్టోబర్ 3న అరెస్టు చేసి జైలుకు పంపించగా అక్టోబర్ 11న జైలు నుంచి విడుదలయ్యారు. విడుదలైనప్పటి నుంచి మళ్లీ ఇదే దొంగతనం చేస్తున్నారు. ఇట్టి నేరాలలో దొంగలించిన ఆయిల్, కాయిల్స్ ను తూప్రాన్ పట్టణంలోని ఆదేశ్ అనే వ్యక్తికి అమ్ముతామని తెలిపారు. ప్రస్తుతం ఆదేశ్ పరారీలో ఉన్నారు. నలుగురు నిందితులు జెసిపి డ్రైవర్లుగా పనిచేస్తూ ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నారు. నిందితులు హర్యానా రాష్ట్రం మేవాట్ జిల్లా బందాస్ మండల కేంద్రానికి చెందిన జుబేర్ ఖాన్, రాజస్థాన్ రాష్ట్రం భారత్ పూర్ జిల్లా జుర్హార గ్రామానికి చెందిన ఫజర్, రాజస్థాన్ రాష్ట్రం భరత్ పూర్ జిల్లా జుర్హార గ్రామానికి చెందిన జాహిద్, హర్యానా రాష్ట్రం ముళాయి జిల్లా పల్వాల్ మండలం టొంక గ్రామానికి చెందిన ఇర్షద్. ఈ నలుగురు నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. నిందితుల వద్ద నుంచి ఒక కారు, నాలుగు మొబైల్ ఫోన్లు, ఒక గడ్డపార, రెండు పానాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కేస్ కు కృషి చేసిన తొగుట సీఐ షేక్ లతీఫ్, రాయపోల్ ఎస్సై రఘుపతి, కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్, జగదేవపూర్ ఎస్సై చంద్రమోహన్, బేగంపేట ఏఎస్సై అమృత్, కుకునూరు పల్లి కానిస్టేబుల్ రమేష్, బేగంపేట కానిస్టేబుల్లు కనకరాజు, సత్యనారాయణ, రాయపోల్ కానిస్టేబుల్లు స్వామి, సోమయ్య, సిద్దిపేట ఐటి సెల్ శ్రీకాంత్ వీళ్లను సిద్దిపేట సిపి అనురాధ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు ప్రకటించారు. ఇదే తరహాలో నేర పరిశోధనలో నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొగుట సిఐ షేక్ లతీఫ్, రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి, బేగంపేట ఏఎస్ఐ అమృత్, పోలీస్ సిబ్బంది మధుసూదన్ రెడ్డి, స్వామి, సత్యనారాయణ, సోమయ్య, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# అ'పూర్వం' ఆత్మీయ సమ్మేళనం






**అందోలు, నవంబర్ 24 (ప్రజాజ్యోతి):**

జడ్ పి ఎచ్ ఎస్ మర్వెల్లి పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వముగా, అహ్లాదకరంగా సాగింది.అందోలు నియోజకవర్గ పరిధిలోని మర్వెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97లో పదవ తరగతి చదివిన విద్యార్థులంతా కలిసి నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో చిన్న నాటి జ్ఞాపకాల కలబోతలతో కార్యక్రమం సాగిన తీరు అపూర్వం. తమకు పాఠాలు బోధించిన గురువులతో సరదాగా అంత్యాక్షరి పాటలు పాడుతూ ఆనందంగా గడిపారు. పాతిక సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చిన్న నాటి స్నేహితులమంతా కలిసి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని, మాకు పాఠాలు బోధించిన గురువులతో సరదాగ గడపడం మధురానుభూతిని కలిగించిందని, పుస్తకాలతో కుస్తీ పట్టిన రోజులు గుర్తుకు వచ్చాయని ఆత్మీయ సమ్మేళన నిర్వాహకులు అన్నారు. ఎప్పుడో పాతిక సంవత్సరాల క్రితం చదివిన పాఠశాల విద్యార్థులు అంతా కలిసి మమ్మల్ని ఈ ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించడంతో కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని, విద్యార్థులతో కలిసి నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం సంతోషాన్నిచ్చిందని అధ్యాపక బృందం ఆత్మీయ సమ్మేళన నిర్వాహకులను అభినందించారు.

# సర్వే డేటా త్వరగా పూర్తి చేయాలి



**తొగుట నవంబర్24 (ప్రజా జ్యోతి):**

అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ ) తోగుట మండలంలో స్పెషల్ క్యాంపైన్ దే సందర్భంగా ఆదివారం వెంకట్రావుపేట పోలింగ్ బూతులు 134.135 సందర్శించి ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓ, ఎమ్మార్వో కార్యాలయంలో కులగణన సర్వే డేటా ఎంట్రీ పరిశీలించి తగు సూచనలు చేశారు. అలాగే కార్యాలయ సిబ్బందితో సమావేశమై డేటా త్వరగా ఎంట్రీ పూర్తి చేయాలి అని ఆదేశించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సంభగ యాదగిరి మమ్మద్ షాదుల్లా



రాయపోల్ నవంబర్ 24 ప్రజా జ్యోతి

అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన గొడుగుపల్లి నర్సయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇంద్రుప్రియల్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మహమ్మద్ షాదుల్లా, సంబగ యాదగిరి వారి కుటుంబాన్ని పరామర్శించి, 5,000 /- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడంలోనే ఆనందంగా ఉంటుందని వారు అన్నారు. ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంభగ రాజేందర్, మేడ్చల్ నవీన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జనతా పార్టీ కార్యకర్త మృతి

### మృతిని కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య



కేశంపేట నవంబర్ 24 ప్రజా జ్యోతి


కేశంపేట మండల పరిధిలోని కోనాయపల్లి గ్రామానికి చెందిన చుక్క వెంకటేష్ గౌడ్ మరణించిన విషయం బిజెపి కార్యకర్తల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రొల్లు రఘు రాములు గౌడ్ మండల సభ్యత్వ నమోదు కార్యవర్గ సభ్యులు సోపరి నరసింహ మండల సభ్యత్వ నమోదు కన్వీనర్ కుమ్మరి మహేష్ ఉపాధ్యక్షులు కంచుకోట నరసింహ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రంగు అంజయ్య సోప్పరి వెంకటేష్ నాగేష్ తో పాటు బిజెపి కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 1997-98 సంవత్సరం

శంకర్ పల్లి 24 నవంబర్ (ప్రజా జ్యోతి)

శంకర్పల్లి మండల పరిధిలోని టంగటూరు గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 1997-98 సంవత్సరం ఎంపీపీ ఎస్ టంగుటూరు పాఠశాలలో7 తరగతి చదివిన విద్యార్థులు 26 సంవత్సరాల సుదీర్ఘకాలం తర్వాత టంగుటూరు గ్రామంలో కలుసు కోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కీర్తిశేషులు నారాయణ సార్ గారిని స్మరించుకుంటూ ఉపాధ్యాయులు పాండు సార్ మల్లారెడ్డి సార్ శ్రీనివాస్ రెడ్డి సార్ గుండాలరావు సార్ సురేందర్ సార్ విట్టల్ సార్ పాల్గొని విద్యార్థులతో తమకున్న అనుబంధాన్ని ఆత్మీయతను పంచుకోవడం జరిగింది.

## ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని క్రషయర్ మిషన్ నిర్వహణ






-పంచాయతీకి కట్టాల్సిన ఆస్తిపన్ను ఎగవేత!

-9ఎకరాల 20 గుంటలకు పైగా ఆక్రమించుకున్నట్లు నిర్ధారణ

తాండూరు, నవంబర్ 24 ప్రజా జ్యోతి :

తాండూర్ మండలం అంతారం గ్రామ పంచాయితీ పరిధిలో కొనసాగుతున్న జరీనా క్రషర్ మిషన్ (కంకర తయారీ యూనిట్స్)ను ప్రభుత్వ భూమిలో దర్జాగా కొనసాగిస్తున్నారు. ఇట్టి యూనిట్ సుమారు 9 ఎకరాల 20 గుంటల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని కంకర తయారీ యూనిట్ను కొనసాగిస్తున్న కూడ అధికారి యంత్రంగం కళ్ళు తెరవలేదనే విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా గ్రామపంచాయతీకి రావలసిన ఆస్తి పన్ను ఎగవేతలో కూడా నెంబర్ వన్ అని చెప్పక తప్పదు. గత రెండెళ్లుగా గ్రామ పంచాయితీకి చెల్లించాల్సిన ఆస్తి పన్నులను చెల్లించకుండా అక్రమంగా పెద్ద ఎత్తున వ్యాపారం కొనసాగిస్తున్నారు నిర్వాహకులు. స్టోన్ క్రషర్ ద్వారా పగలు రాత్రి అనే తేడా లేకుండా కంకర తయారు చేస్తు పెద్ద ఎత్తున వ్యాపారం నిర్వహిస్తున్నారు.ఈ కార్మాగారానికి ఇదివరకే 6 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా మరో మూడు ఎకరాల20 గుంటల ప్రభుత్వ స్థలం కంకర తయారీ యూనిట్ నిర్వాహకులు ఆక్రమించుకున్నారు. ఇట్టి వ్యవహారంపై గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదుతో వెలుగులోకి రావడం మూలంగా గత రెండు రోజుల క్రితం తాండూరు మండల రెవెన్యూ శాఖకు చెందిన ప్రభుత్వ సర్వేయర్ మహేష్ సమక్షంలో జరీనా క్రషర్ స్టోన్ కు సంబంధించిన భూమిని సర్వే చెయ్యాగా అసలు విషయం బయట పడిందని గ్రామస్తులు చెప్తున్నారు . గ్రామ పంచాయితీ పరిధిలో కొనసాగుతున్న కార్మాగారంలో రెండు క్రషర్ స్టోన్ మిషన్ లు భారీ భవనాలు నిర్మించి తప్పుడు పత్రాలతో పంచాయితీ ఆధాయానికి గండి కొడుతూ మోసం చేస్తున్నాడనే విమర్శలు ఉన్నాయి. గత కొన్ని సంవత్సరాల నుండి అటవీ ప్రాంతంలోని రాతిని తరలించడం కోసం భారీ యంత్రాలను ఉపయోగించారని తెలిసింది. ఇంతా జరుగుతున్న కూడ జరినా స్టోన్ క్రషర్ యాజమాన్యంపై అధికారులు ఏవిధమైన చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న వ్యాపారాల లావాదేవిలకు సంబంధించి అధికారులు కొత్త మ్యాప్ వేసి ఆస్తి పన్ను వసూల్ తో పాటు అనుమతి లేకుండా నిర్మించిన వాటిపై భారీ జరిమాన విధించాలని గ్రామస్తులు కొరుతున్నారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ సంబదిత అధికారులు స్పందించి అక్రమాలకు పాల్పడిన వ్యాపారాలపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ప్రతి ఒక్కరు ధ్యానం నేర్చుకోవాలి

- రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్



వికారాబాద్ ప్రతినిధి,నవంబర్ 24(ప్రజా జ్యోతి):

ప్రతి ఒక్కరు ధ్యానం నేర్చుకోవాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. ఆదివారం వికారాబాద్ జిల్లా, కోట్ పల్లి మండలంలోని క్వాంటం లైఫ్ ఫౌండేషన్ లో నిర్వహించిన బ్రహ్మ జ్ఞాన దివస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ, అందరు ధ్యానం గురుంచి తెలుసుకోవాలని సూచించారు. క్వాంటం లైఫ్ ఫౌండేషన్ ఫౌండర్లు ఆధ్యాత్మిక తత్త్వవేత్తలు డాక్టర్ న్యూటన్, డాక్టర్ లక్ష్మీ వికారాబాద్ జిల్లా లో ఏర్పాటు చేసిన ఈ ధ్యాన కేంద్రం ద్వారా ప్రపంచమే ఈ రోజు ఇక్కడ వైపు చూసేలా చేశారని కొనియాడారు. మానవ జీవితంలో ప్రతి ఒక్కరు ధ్యానం నేర్చుకోవాలని, మీరు నేరుచుకొన్న ధ్యాన జ్ఞానాన్ని ఇతరులకు పంచాలని కోరారు.డాక్టర్ న్యూటన్ కొండవీటి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు ధ్యానం నేర్చుకోవాలని, ప్రకృతిని ప్రేమించాలని, ప్రాణుల పట్ల దయతో ఉండాలన్నారు. ప్రపంచం అతలాకుతులమైన నాటికి చెట్లే మనుకు జీవనాధారాలు అవుతాయని తెలిపారు. దీనికి గాను ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోరారు. క్వాంటం లైఫ్ ఫౌండేషన్ లో 80 శాతం భూమిని మొక్కలను నాటినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సినీ నటి రెజీన, బిజెపి రాష్ట్ర నాయకులు విజేందర్ గౌడ్, భాస్కర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీ న్యూటన్, లైఫ్ ఫౌండేషన్ ట్రస్టీలు, ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్ష

- జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.రేణుకా దేవి వెల్లడి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్( ప్రజా జ్యోతి):

వికారాబాద్ జిల్లాలో ఆదివారం జరిగిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్(ఎన్ ఎం ఎస్) అర్హత పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈవో) ఎం.రేణుక దేవి తెలిపారు. జిల్లాలో మొత్తం 6 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,వికారాబాద్ పట్టణంలో నాలుగు, తాండూర్ పట్టణంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ అర్హత పరీక్షకు జిల్లావ్యాప్తంగా మొత్తం 1026 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. పరీక్షకు 1026 మంది విద్యార్థుల్లో 51 మంది పరీక్షకు హాజరు కాలేదని,మిగతా 975 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావడం జరిగిందని ఆమె తెలిపారు.అన్ని పరీక్ష కేంద్రాలలో అన్ని వసతులు ఏర్పాటు చేసి పరీక్షలను సజావుగా ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించడం జరిగిందని తెలిపారు.పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు నాలుగు సంవత్సరాల పాటు సంవత్సరానికి 12,000 రూపాయలు చొప్పున స్కాలర్షిప్ వస్తుందని ఆమె వెల్లడించారు. వికారాబాద్ జిల్లాకు మొత్తం 74 స్కాలర్షిప్ లు మంజూరు కావడం జరిగిందన్నారు. ఆదివారం పరీక్ష రాసిన విద్యార్థుల నుండి 74 మంది విద్యార్థులను మెరిట్ ప్రాతిపాదిక మీద ఎంపిక చేసుకోవడం జరుగుతుందని,ఎంపిక ప్రక్రియ మొత్తం రాష్ట్రస్థాయిలో జరుగుతుందని వికారాబాద్ జిల్లా ప్రభుత్వ పరీక్షల ఇన్చార్జి కే. రామ్ రెడ్డి తెలిపారు.

# సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది...

- డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి బట్టి
- క్యాంప్ కార్యాలయం నుంచి వీసీ లో పాల్గొన్న కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 24( ప్రజా జ్యోతి):**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జార?ండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.... సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైనదని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తాయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్దీ కరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్దరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, పాఠశాల్లలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టి సారించిందని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజన్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని, డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో వికారాబాద్ జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, తదితరులు పాల్గొన్నారు.

# కీసర ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదాలు: నిర్లక్ష్యం, అక్రమ నిర్మాణాలతో తీవ్ర ఇబ్బందులు



**కీసర, నవంబర్ 24:(ప్రజా జ్యోతి)**

కీసర నుండి నగరానికి వెళ్లే ప్రధాన రహదారిపై అక్రమ నిర్మాణాలు, సెట్‌బ్యాక్‌ల మినహాయింపులు, రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించక పోవడం వలన రోడ్డు ప్రమాదాలు నిత్యం చోటు చేసుకుంటున్నాయి. ఈ సమస్యలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తాజాగా, కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో తెల్లవారుజామున మరో ప్రమాదం చోటు చేసుకుంది. పెళ్లి వేడుక నుంచి తిరిగి వస్తున్న స్విఫ్ట్ కారు, రాఘవేంద్ర హోటల్ ముందు ఆగి ఉన్న బ్రీజా కారును ఢీ కొట్టింది. టిఫిన్ చేసేందుకు ఆగిన బ్రీజా కారులో ఎవరూ లేకపోవడంతో ప్రమాద తీవ్రత తగ్గింది. అయితే, స్విఫ్ట్ కారు డ్రైవర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. డ్రైవర్ నిద్రపోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణంగా గుర్తించారు. రహదారులపై భద్రతా సమస్యలు హోటళ్లు, వైన్స్, దుకాణ సముదాయాలు సెట్‌బ్యాక్ నిబంధనలను పాటించక పోవడం వల్ల రోడ్డు పక్కన పార్కింగ్ సమస్యలు, ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వ్యాపారం నిర్వహించే వారిలో కొందరు కనీసం ట్రాఫిక్ నియంత్రణ కోసం ఒక వాచ్‌మన్‌ను కూడా నియమించక పోవడం పరిస్థితిని మరింత ఇబ్బందికరంగా మారుస్తోంది. తగిన చర్యలు అవసరం సెట్‌బ్యాక్‌ల అమలు అక్రమ నిర్మాణాలను తొలగించి, సెట్‌బ్యాక్ నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలి. ట్రాఫిక్ నియంత్రణ రద్దీ ప్రాంతాల్లో పార్కింగ్ నియంత్రణతో పాటు ట్రాఫిక్ మానిటరింగ్ మెరుగుపర్చాలి. ప్రజల అవగాహన డ్రైవింగ్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలి. వాచ్మన్ల నియామకం హోటళ్లు ఇతర వ్యాపార సంస్థలు తమ ప్రాంగణాల వద్ద ట్రాఫిక్ నియంత్రణ కోసం వాచ్‌మన్‌లను నియమించాలి. ఈ ఘటన రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని మరోసారి గుర్తు చేస్తోంది. సంబంధిత శాఖలు పోలీస్, మున్సిపల్ అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటేనే ఇలాంటి ప్రమాదాలు తగ్గుతాయని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. మరి సంబందిత అధికారులు ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## వన భోజనాలతో ఐక్యత,స్నేహభావం పెంపొందుతాయి వి జగదీశ్వర్ గౌడ్




**శేరిలింగంపల్లి, నవంబర్ 24 (ప్రజాజ్యోతి):**

కార్తీక మాస వనభోజనాలతో ఐక్యత,స్నేహభావం పెంపొందుతుందని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని కూకట్పల్లి చిత్తారమ్మ దేవాలయంలో ఏర్పాటుచేసిన కూకట్పల్లి కౌండిన్య సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక వనభోజనాల కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులతో కలిసి పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే చోట చేరి సామూహిక భోజనాలు చేయడం అభినందనీయమన్ని,కార్తీకమాస వన భోజనాలు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు శేరిలింగంపల్లి కౌండిన్య సేవా సమితి అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్,నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు,ఏకాంత్ గౌడ్,యాదగిరి గౌడ్,సుధాకర్ గౌడ్,కరుణాకర్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,పుట్ట వినయ్ కుమార్ గౌడ్,హరినాథ్ గౌడ్,విష్ణు,మహిళా నాయకులు కల్పన ఏకాంత్ గౌడ్,శిరీష సత్తూర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని కులాలను గౌరవిస్తూ మన కుల అభివృద్ధికి కృషి చేయాలి వి.జగదీశ్వర్ గౌడ్


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది



**శేరిలింగంపల్లి, నవంబర్ 24 (ప్రజాజ్యోతి):**

గ్రేటర్ హైదరాబాద్ శాలివాహన (కుమ్మరి) సంఘం ఆధ్వర్యంలో బిహెచ్ఈఎల్ టౌన్షిప్ నందు ఏర్పాటు చేసిన కార్తిక వన భోజనం కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగం పల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కుమ్మరన్న కుండకు గౌడన్న కల్లుకు మధ్య ఎంతో అనుబంధం ఉందని గుర్తుచేశారు, అన్ని వెనుకబడిన కులాలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ వారిని తమ వంతు ప్రోత్సహిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ పరంగా, వ్యక్తిగతంగా తాము బీసీల హక్కుల సాధనకు సహకరిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు ఉరిటీ వెంకట్ రావు, ప్రసాద్, మన్నేపల్లి సాంబశివ రావు,సయ్యద్ గౌస్,అమరేందర్ రెడ్డి, రవీందర్, కృష్ణ, శివ, మహిళలు ఉరిటీ వసుంధర,పావని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేసరిగిరికి పోటెత్తిన భక్తులు



**కీసర/నవంబర్/24(ప్రజా జ్యోతి)**

తెలంగాణ సుప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక మాస ఆదివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కాశీ పీఠం పీఠాదీశ్వరులు పరమ హంస పరివ్రజాకాచార్య శ్రీ శ్రీ శ్రీ శివనాగేంద్ర సరస్వతీ స్వామీజీ గారు స్వామివారిని దర్శించుకుని రామలింగేశ్వర స్వామి క్షేత్ర విశిష్టత గురించి అనుగ్రహ ప్రవచనం చేశారు. ఆలయ ప్రాంగణంలో కీసర నాట్యమండలి చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది.

## దుండిగల్ 60 గజాల వీర హనుమాన్ కాలనీ కి రోడ్డు నిర్మాణానికి హామీ

-మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తాను కోలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపుర్ నవంబర్ 24(ప్రజా జ్యోతి)**

కుత్బుల్లాపుర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ దుందిగల్ గ్రామం ఆనుకొని ఉన్న 60 గజాల వీర హనుమాన్ కాలనీ వాసులు గత కొని సంవత్సరాలుగా రోడ్డు వసతి లేక తీవ్ర ఇబ్బంది పడుతునం అని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మర్యాదాపుర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం హన్మంతన్న పై అధికారులుతో మాట్లాడి వీలైనంత తొందరగా రోడ్డు పనులు ప్రారంభించాలి కోరారు. రోడ్డు నిర్మాణానికి సంబంధిత అధికారులను కాలనీ ప్రాంతానికి వెళ్లి నివేదిక ఇవ్వాల్సిందని ఆదేశించారు. దాశబ్ద కాలం గా అపరిష్కృతంగా ఉన్న రోడ్డు సమస్య పరిష్కారం లభిస్తుండడం తో వెంచర్ యజమానులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ జాయింట్ సెక్రటరీ పోలీస్ జీవెందర్ రెడ్డి,మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు బెంబిడి మల్ల రెడ్డి,మాజీ కౌన్సిలర్ సురేష్ బాబు మరియు కాలనీ వాసులు కట్టా మహాలక్ష్మి, సాయిరాం, టి. రమేష్,బట్టు విక్రమ్,సురేష్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

## వన భోజనాలు మనలో ఐక్యతను, సామాజిక స్పృహను పెంపొందిస్తాయి

**- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**




**కుత్బుల్లాపూర్ నవంబర్ 24(ప్రజా జ్యోతి)**

128 - చింతల్ డివిజన్ హెచ్ఎంటీ కాలనీలో నిర్వహించిన "కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం" కార్తీక వనభోజన కార్య క్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కార్తీక వన భోజనాలు మనలో ఐక్యతను, సామాజిక స్పృహను పెంపొంది స్తాయి. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్. శంకర్ ముదిరాజ్, గరిశే శేఖర్ ముదిరాజ్, సంఘ సభ్యులు కుమార్, రామకృష్ణ, వెంకటేష్ ముదిరాజ్, ఉదయ్, వేణు, బాల్రాజ్, యాదగిరి, మన్నయ్య, ఉమేష్, పద్మ, కృష్ణవేణి, నల్ల వేణు, పెంటయ్య ముదిరాజ్, ఇతర కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసాన్ని పురస్కరించుకుని వివిధ కుల సంఘాలు

**వనభోజనాల కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్ నవంబర్ 24(ప్రజా జ్యోతి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పలు కుల సంఘాలు ఏర్పాటు చేసిన కార్తీక మాసం వన మహోత్సవ కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శెట్టి బలిజ సంక్షేమ సంఘం, శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘం, తెలంగాణ రాష్ట్ర బట్ట రాజుల సంఘం, కాపు సేవ సమితి, కుత్బుల్లాపూర్ ముదిరాజ్ సంఘం, భాగ్యనగర్ కొప్పుల వెలమ సంఘం వారు వేరు వేరుగా ఏర్పాటు చేసిన కార్తీక వనబోజన మహోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని, పలు కుల సంఘాలు ఏర్పాటు చేసిన వన భోజన ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. సంక్షేమ సంఘాల తోనే సామాజిక అభివృద్ధి సాధ్యమ వుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టిన కుల గణనలో ప్రతి ఒక్కరూ పాల్గొంటున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలు సంక్షేమ సంఘాల, కుల సంఘాల నాయకులు, పెద్దలు, కుల సంఘాల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**- నిర్వహించిన తాడిబోయిన రామస్వామి**



**శేరిలింగంపల్లి, నవంబర్ 24 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సురభి కాలనీలో అవేటి మనోహర్ సురభి కళా మందిరంనందు మెడికవర్ హాస్పిటల్స్, చందానగర్ వారి సౌజన్యంతో సురభి కాలనీ వాసుల సంక్షేమ సంఘం వారి సహకారంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఉదయం గం. 9.00 ల నుండి మధ్యాహ్నం గం. 2.00 వరకు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో ఎత్తు, బరువు,కంటి,దంత, రక్తపోటు, షుగర్, పల్స్, బీ.ఎం.డి (ఆర్థో, బోన్ మ్యారో డెన్సిటీ), ఈ.సీ.జీ. మొదలగు పరీక్షలు నిర్వహించారు. వైద్యులు డాక్టర్. ఆదిత్య (జనరల్ ఫిజిషియన్), డాక్టర్ నదీమ్ (డెంటల్), వాసన్ ఐ కేర్ నరేష్ గౌడ్ తదితరులు వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ...మారిన జీవన శైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పులవల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారు. అని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం కావున,కొన్ని జాగ్రత్తలు తీసుకున్న యెడల మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు నిత్యం వ్యాయామం, యోగ, ధ్యానము, నడక, కనీసం 40 నిమిషాలు చేయాలి. సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్,పాలు,పాల ఉత్పత్తులు, చేపలు, గ్రుడ్లు, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకొని, ఆరోగ్యం కాపాడుకోవాల ని తెలిపారు. సాధ్యమైనంత మేరకు ఆల్కహాల్, పొగాకు, పొగాకు ఉత్పత్తులు, ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాల ని తెలిపారు. అనారోగ్యంగా ఉంటే,అశ్రద్ధ చేయకుండా,వెంటనే వైద్యులను సంప్రదించి,వారి సూచనలు, సలహాలు పాటించి,ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాల ని సూచించారు.మనం తీసుకొనే ఆహారం సమయ పాలన పాటించాల ని తెలిపారు.ఈ వైద్య శిబిరంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఎస్ ఏ.చంద్రశేఖర్, ఎస్ ఏ. జయకృష్ణ, సి.వి.భాను,వి. జితేంద్ర, ఆర్. వెంకట్ రెడ్డి,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్,పాలెం శ్రీను,అమ్మయ్య చౌదరి, విజయలక్ష్మి, ఎం ఎస్.రావు,సత్యవాణి హాస్పిటల్ ప్రతినిధి నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో 120 మందికి వైద్యసేవలు అందించామని మెడికవర్ హాస్పిటల్ వైద్యులు తెలిపారు.

## ఆర్. కే. వై టీం ఆధ్వర్యంలో రగ్గుల పంపిణీ

**- పేదలకు అండగా ఆర్ కే వై టీమ్ సభ్యులు గణేష్ ముదిరాజ్**



**శేరిలింగంపల్లి, నవంబర్ 24)ప్రజాజ్యోతి):**

ఆర్ కే టీం అధ్యక్షులు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో నివసిస్తున్న నిరు పేదలకు చలి తీవ్రత నుండి రక్షించుకోవడానికి రగ్గుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ప్రతి సంవత్సరం చలి తీవ్రత నుండి రక్షణ పొందడానికి, ఏ ఆసరా లేకుండా రైల్వే స్టేషన్ లలో, ఫూట్ పాత్ లై పడుకునే అభాగ్యులకు రగ్గుల పంపిణీ కార్యక్రమం చేపడు తున్నట్లు ధాత గణేష్ ముదిరాజ్ తెలిపారు. ఆర్ కే వై టీమ్ సభ్యులు ఎక్కడ, ఎవరికీ ఎలాంటి ఆపద సంభవించిన ముందుండి తమ వంతు సహాయ, సహకారాలు అందించడమే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. వేసవికాలంలో చలి వేంద్రాలు, వర్షా కాలంలో గొడుగులు, చలికాలంలో దుప్పట్లు పంపిణీ చేస్తూ అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్నారు. పార్టీల కతీతంగా, రాజకీయ కోణంలో కాకుండా సేవ చేయడంలో ముందుంటూ, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని గుండె గణేష్ ముదిరాజ్ తెలిపారు. రాజకీయ కోణం లో కాకుండా సేవే మార్గంగా గణేష్ ముదిరాజ్ చేస్తున్న తీరు అభినందనీయ మని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవికుమార్ యాదవ్ అన్నారు. ప్రతీ ఒక్కరు ఆయన ను ఆదర్శంగా తీసుకోవాలని అభిప్రాయ పడ్డాడు. అన్ని విధాలుగా గణేష్ కు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు బిజెపి పార్టీ సీనియర్ కోంచ శివరాజ్, ముదిరాజ్, జె రాము నరేష్, హరి, రాహుల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాపు, మున్నూరు కాపు 4వ కార్తీక మాస వన భోజన మహోత్సవం

**-మిరియాల రాఘవరావు**



**శేరిలింగంపల్లి, నవంబర్ 24 (ప్రజాజ్యోతి):**

కార్తీక మాసం సంధర్భంగా కొండాపూర్ డివిజన్ కు చెందిన కాపు, మున్నూరు కాపు సంఘము వారి కుటుంబ సభ్యుల తో కలిసి కార్తీక మాస వనబోజన మహోత్సవంను కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడ 8వ బెటాలియన్ భిక్షపతి ఫంక్షన్ హాలులో 24వ తేది ఆదివారం రోజున ఘనంగా గానిర్వహించారు.మహిళలు,పిల్లలకి సరదాగా క్రీడలు, ఆటపాటల కార్యక్రమము తో విశేషంగా అలరించారు.అనంతరం వారికి బహుమతులు ను అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కాపు నాయకులు, ప్రముఖ బిల్డర్, సంఘ సేవకులు మిర్యాల రాఘవరావు వారి తనయుడు ప్రీతంకుమార్ లు హాజరయ్యారు.వారిని సంఘం కార్యవర్గ సభ్యులు శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం లను అందించారు.అనంతరం మిర్యాల రాఘవరావు కార్యక్రమంలో పాల్గొన్న కాపు, మున్నూరు సంఘం సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ...ముఖ్యంగా కాపు, మున్నూరు కాపు వారు వారిపిల్లలకు మంచి విద్య ను అందించాలని ఒక్క విద్యతో ఉజ్వలమైన భవిష్యత్ ఉంటుందని కాబట్టి విద్యకి తొలి ప్రాధాన్యత ఇవ్వాలి అని ఆయన అన్నారు. అలాగే సంఘం కి చెందిన కుటుంబ సభ్యులు సంఘటితంగా ఏర్పడి నేడు 4వ సంవత్సరం కాపు, మున్నూరు కాపు వన భోజన మహోత్సవం ను నిర్వహించడం సంతోషం గా ఉందని ఈ కార్యక్రమము దిగ్విజయంగా నడిపించిన సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆకుల లలిత మాజీ ఎమ్మెల్సీ,మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్ లతో పాటుగా కాపు,మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు కె.శివకుమార్, వెంకట రమణ చరణ్ నాయుడు,వసంత రావు, నాయుడు,ఎన్.వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ పటేల్, చంద్ర మౌళి,ఎలెం వెంకటేశ్వర్లు, మహిళా ప్రతినిధులు విజయలక్ష్మి, మాధవి, వాణి, దేవిక,శ్రీదేవి,సిరి,జ్యోతి,చంద్ర కళ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యులు డి జగదీష్**
**- సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శిగా అల్లి దేవేందర్ ఎన్నిక**

**చేవెళ్ల నవంబర్ 24(ప్రజా జ్యోతి):**
డిసెంబర్ 11,12 తేదీలలో జరిగే సిపిఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యులు జగదీష్ పిలుపునిచ్చారు. చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో సిపిఎం పార్టీ డివిజన్ స్థాయి ముఖ్య కార్యకర్త సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యులు డి జగదీష్ పాల్గొన్నారు. గత మహాసభ నుంచి ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. చేవెళ్ల డివిజన్ లో పార్టీ అభివృద్ధి గురించి పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాల గురించి వాటి పరిష్కారం గురించి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చర్చించారు. ఇల్లు ,ఇళ్ల స్థలాల పోరాటాలపైన కార్మికుల సమస్యలపైన ఈ సమావేశంలో చర్చించారు. రాబోయే రోజులలో పేద ప్రజల సమస్యలపై నిర్విరామంగా అనేక ఉద్యమాలు నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా మహాసభలకు కార్మికులు కర్షకులు ప్రజా సంఘాల నాయకులు ప్రజలు భారీగా తరలిరావాలని కోరారు.చేవెళ్ల డివిజన్ కమిటీ ఎన్నిక సిపిఎం చేవెళ్ల డివిజన్ కమిటీ కార్యదర్శిగా అల్లి దేవేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 8 మంది సభ్యులను డివిజన్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాసంఘాల డివిజన్ నాయకులు ప్రవీణ్ కుమార్, ప్రభుదాస్, బేగరి అరుణ్ కుమార్, ఎర్రవల్లి శ్రీనివాస్, స్వామి గౌడ్, బేగరి తేజ, పవన్ కుమార్ జంగయ్య, జుబేర్, మహేష్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.





# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**చేవెళ్ల నవంబర్ 24(ప్రజా జ్యోతి):**
చేవెళ్లలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు 2007- 08 వరకు చదువుకున్న విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. 16 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకే చోట కలవడంతో సందడి వాతావరణం నెలకొంది. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని విద్యార్థి దశలో గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అందరం ఒకేచోట కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు. అలాగే తమకు విద్యాబోధన నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పెరిక సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాల ఆత్మీయ సమ్మేళనం

**-మంత్రి పొన్నం ప్రభాకర్..**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**
పెరిక కులస్తుల కార్తీకమాస వనభోజన ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా ఎం ఈ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులు కుల కుల కార్పొరేషన్ సాధకులు వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈ సమావేశాలు కుల ఐక్యతకు ఎంతగానో ఉపయోగపడతాయి ప్రభుత్వం సమగ్ర ఇంటింటి సర్వే చేబడుతుంది సర్వేలో పెరిక కుల బంధువులు అందరూ పాల్గొనాలి తెలంగాణ ప్రభుత్వం దేశానికి దిక్సూచిగా ఈ కార్యక్రమం జరుగుతుంది అని అన్నారు ఎన్యుమరేటర్స్ రాకపోతే పిలిపించుకొని సర్వే నిర్వహించుకోవాలి కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ గా వీరయ్య ను నియమించుకున్నం అని అన్నారు ప్రభుత్వం ఏర్పడగానే పెరిక కార్పొరేషన్ ఏర్పాటు చేసుకొని 50 కోట్లు కేటాయించుకున్నం అని అన్నారు యువత ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది .కుల గణన పూర్తి చేసుకొని మనమెంతో మనమంతా పెరిక కుల ఆర్థికంగా ,సామాజికంగా విద్యాపరంగా అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు విద్య కు ప్రాధాన్యత ఇవ్వండి రేపటి భవిష్యత్ కి పునాది వేయండి అని అన్నారు ముత్తినేని వీరయ్యలి పెరిక కుల కార్పొరేషన్ సాధకులు, తెలంగాణ ప్రభుత్వ వికలాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి కోరిక మేరకి పెరిక కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి,50 కోట్లు కేటాయించిన ఘన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది అని ఈ అంశం లో అత్యంత ముఖ్య పాత్ర పోషించిన ఆనాటి బీసీ డిక్లరేషన్ కమిటీ చైర్మన్ మరియు ప్రస్తుత బి సి సంక్షేమ శాఖ మంత్రి వర్యులు, బీసీ ల ఆత్మ గౌరవ ప్రతీక, బిసిల ఆత్మ బంధువు పొన్నం ప్రభాకర్ అన్న కి పెరిక పుర గిరిక్షత్రియ కులం తరుపున ధన్యవాదాలు తెలిపారు త్వరలోనే మన సమగ్ర కుల గణన ద్వారా మన లెక్క తే లబోతుంది దీనికి కారణం అయిన రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు కి బిసి సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్న గారికి, రాష్ట్ర క్యాబినేట్ మంత్రులు కి టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కుల పెద్దలు తో పాటు 4 వేల మందీ పెరిక కుల కుటుంబాలు పాల్గొన్నాయి



# కార్తీకమాసం పర్వదినానా సామూహిక వ్రతాలు



**చేవెళ్ల నవంబర్ 24(ప్రజా జ్యోతి):**
కార్తిక మాసం పర్వదినం పురస్కరించుకొని చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా నిర్వహించారు. ఆదివారం డీఎంఆర్ గార్డెన్ లో 'తెలంగాణ సామాజిక సమరసత' సంస్థ నేతృత్వంలో పూజారి పవన్ పంతులు ఆధ్వర్యంలో జరిగిన వ్రతాల్లో 132 మంది దంపతులు,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం సామాజిక సమరసత కన్వీనర్ అప్పల ప్రసాద్ మాట్లాడుతూ..కులా లకతీతంగా సామూహిక సత్య నారాయణ వ్రతాలు నిర్వహించామని తెలిపారు. తల్లిదండ్రులు టీవీ సీరియల్స్ చూడడం మానేసి తమ పిల్లలకు భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని తెలియజేయాలన్నారు. అనంతరం పిల్లల చేత మాతృదేవో భవ, పితృదేవో భవ, ఆచార్యదేవోభవ అని పలికించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక సమరసత రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్, జిల్లా కన్వీనర్ దామోదర్ రెడ్డి, సభ్యులు సత్య నారాయణ, కవ్వగూడెం శ్రీను, లక్మా రెడ్డి, నందు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు తీగుళ్ల నర్సింలు, నరసింహ రెడ్డి, అచ్చిరెడ్డి, నాగిరెడ్డి, శ్రీపాల్ రెడ్డి, జయరాం రెడ్డి, మహేందర్ రెడ్డి, గోపాల్, అచ్చిరెడ్డి, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి వాలీబాల్ టోర్నమెంట్ లో భాగంగా ప్రథమ బహుమతి లక్ష రూపాయలు

**- ద్వితీయ బహుమతి 50,000**
**- తృతీయ బహుమతి 25000అందజేసిన**
**- సి ఎస్ విటల్ మెమోరియల్ ట్రస్ట్**




**శంకర్ పల్లి 24 నవంబర్ (ప్రజా జ్యోతి)**
శంకర్పల్లి మండల టంగాటూర్ పరిధిలోని ఓ ఫామ్ హౌస్ లో వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులు జీ ఆర్, కిరణ్ డివిఎం టీజీ ఆర్టీసీ మరియు మాజీ జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు,సుభిషి ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ చైర్మన్ టి. వేణుగోపాల్ రెడ్డి, ప్రశాంత్, మాట్లాడుతూ... గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత నైపుణ్యాలను అందిపుచ్చుకోవడానికి సిఎస్ విట్టల్ మెమోరియల్ ట్రస్ట్ చేయూతనందిస్తుందని ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ అజయ్ మరియు శ్రీనివాస్ ఎలవర్తి అన్నారు. జాతీయ స్థాయిలో క్రీడాకారులతో టోర్నమెంటును నిర్వహించడం అభినందనీయమని ఇకముందు నిర్వహించే ఎలాంటి ట్రస్ట్ ఈ కార్యక్రమాలకు మా సంపూర్ణ సహకారం అందజేస్తామని అన్నారు. టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతిని సదరన్ సునామి టీం కి ద్వితీయ బహుమతి మరియు జీఎస్టీ ముంబై తృతీయ బహుమతి రైల్వేస్ వారు గెలుచుకున్నారు. వారికి ప్రథమ బహుమతి రూపాయలు 1,00000 ద్వితీయ బహుమతి ద్వితీయ బహుమతి 50,000 తృతీయ బహుమతి 25,000 అందజేసి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు అజయ్,ఇండియన్ ఆర్మీ సునీల్ గౌడ్ ,వెంకట్, రవి,గోపాల్,ప్రశాంత్,గిరీష్, భరత్, కిషర్,జైపాల్ రెడ్డి , మరియు స్నేహితులు వివిధ రాష్ట్రాల క్రీడా కారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జడ్చర్ల లో 68 వ ఎస్ జీ ఎఫ్ అండర్ 19 రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలు ప్రారంభం

-పాల్గొనున్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి



జడ్చర్ల నవంబర్ 24 (ప్రజా జ్యోతి)

ఎస్ జి ఎఫ్ అండర్ 19 రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలు జడ్చర్ల పట్టణంలో అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి 25 నుండి 27 వరకు రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల బాయ్స్ గర్ల్స్ పాల్గొన్న ఉన్నాయని ఈ పోటీలకు జడ్చర్ల పట్టణంలోని మినీ స్టేడియంలో బాయ్స్ జడ్పీహెచ్ఎస్ బాయ్స్ స్టేడియంలో గర్ల్స్ జట్ల కు పోటీలు నిర్వహించనున్నామని ఇందుకు గాను మైదానాలు సిద్ధం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఫుట్బాల్ పోటీలను ప్రారంభించడానికి స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఎస్ ఏ టి జి ఎస్ చైర్మన్ శివసేన రెడ్డి జిల్లా అధికారులు పాల్గొననున్నారని ఈ క్రీడల్లో పాల్గొన్న నున్న ఉమ్మడి పది జిల్లాల క్రీడాకారుల బసకై వైష్ణవి జూనియర్ కాలేజ్ చైతన్య జూనియర్ కాలేజ్ లో ఏర్పాటు చేసినట్లు ఫిజికల్ డైరెక్టర్ మోయిన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ మినహాజుద్దీన్, తూడి అనిల్ రెడ్డి, వంశీకృష్ణ, వంశీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## మద్యం సేవించి..డ్రైవ్ చేయొద్దు



పాపన్నపేట,నవంబర్ 24,(ప్రజాజ్యోతి):

మద్యం సేవించి వాహనాలు డ్రైవ్ చేస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం ఏడుపాయల కమాన్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 11మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాహన దారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. ఇందులో భాగంగా ఏఎస్ఐ రమేష్, కాని స్టేబుళ్లు బస్వరాజు, వెంకటేష్, హోంగార్డు మల్లేశం తదితరులు ఉన్నారు.

## వివాహిత అదృశ్యం

శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 24

వివాహిత అదృష్టమైన సంఘటన చెన్నాపూర్ లో చోటుచేసుకుంది, శివ్వంపేట మండలం చెన్నాపూర్ గ్రామానికి చెందిన మర్కంటి రాకేష్ (25) అతని భార్య మర్కంటి వీణ(23) కనిపించట్లేదు ఆదివారం పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇచ్చినారు, ఏఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం శనివారం ఉదయం మర్కంటి రాకేష్ పనిమీద శివంపేటకు వెళ్లాడు అని,అతని తల్లిదండ్రులతో కలిసి భార్య వీణ పొలం వద్దకు వెళ్ళింది,మధ్యాహ్నం భోజనానికి వీణ ఇంటికి వెళ్ళింది, అయితే రాకేష్ తల్లిదండ్రులు మూడు గంటలకు ఇంటికి వచ్చి చూడగా వీణ కనిపించలేదు అని చుట్టుపక్కల వెతికిన, బంధువులకు ఫోన్ చేసిన ఆచూకీ తెలియకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని వారు తెలిపారు.

# సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది:రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు





-డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి

-సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి

-జిల్లాలో చేపట్టిన చర్యలను డిప్యూటీ సీఎం వివరించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి, నవంబర్ 24 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జార?ండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టికి సాధించిందని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ సర్వే పనులు వేగవంతం చేసినట్లు తెలిపారు. వలస కుటుంబాలు డోర్ లాక్ కుటుంబాలను గ్రామాలకు పిలిపించి సర్వే జరుపుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో, సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు ఇతర జిల్లా ఉన్నతాధికారులు ఆయా మండలాలలో పర్యటించినప్పుడు తరచూ సంక్షేమ వసతి గృహాలను, సంక్షేమ గురుకుల పాఠశాలలను తనిఖీ చేసేలా ఆదేశించినట్లు తెలిపారు. తనిఖీ సమయంలో భోజనం చేసేలా, కిచన్ షెడ్డు, వంట సామాగ్రి పరిశీలించేలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. అన్ని సంక్షేమ వసతిగృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# కరపత్రం విడుదల చేస్తున్న మాలాల హక్కుల నాయకులు

-మాలల సింహగర్జన సభ విజయవంతం చేయండి

-సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కోడిగంటి నందం

జడ్చర్ల నవంబర్ 24 (ప్రజా జ్యోతి)



మాలల సింహ గర్జన హైదరాబాద్ లో తలపెట్టిన మాలల సింహగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ నియోజకవర్గంలోని మిడ్జిల్ మండలం వేముల గ్రామంలో కరపత్రం విడుదల చేశారు ఆ సంఘం సభ్యులు. ఈ సందర్భంగా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి నందం మాట్లాడుతూ మాలలంతా ఏకమై మరో ఉద్యమానికి నాంది పలకాలని రాజ్యాంగ హక్కులను కాల రాస్తూ ఉంటే చూస్తూ ఊరుకోవద్దన్నారు. మాలాల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ వారసులుగా రాజ్యాంగ హక్కులు కాపాడుతూనే మాలల ఆత్మ గౌరవాన్ని కాపాడుకునే ఉద్యమంలో భాగస్వామ్యం అవుదామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టిన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలిపి వేయాలని. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటూ నుంచి అనగా 2 జూన్ 2014 నుండి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి పథకాల వారిగా లబ్ధి పొందిన 59 షెడ్యూల్ కులాల వారీగా వివరాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్రంలో పెరిగిన ఎస్సీ జనాభా ప్రకారం రిజర్వేషన్ 15 నుంచి 22 శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలు కులాల వారిగా బహిర్గతం చేయాలని. ఎస్సీ సంక్షేమ ఫలాలు దళిత బంధు లబ్ధిదారుల జాబితాను కులాల వారీగా విడుదల చేయాలాన్నారు. గురుకుల మరియు ఓవర్సీస్ విద్యా రంగాల్లో లబ్ధి పొందిన మాల మాదిగల ఉప కులాల వారిగా లెక్కలతో ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేసే ప్రక్రియ ఇంతవరకు ఎందుకు ప్రారంభించలేదని కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ సమాధానం చెప్పాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న ఎస్సీ బ్యాక్ లాక్ పోస్టులను వెంటనే భర్తీ చేస్తూ ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల కులాల సీనియర్ సభ్యులు పెరుమళ్ళ జంగయ్య దామోదర్ లకుమల్లా రామస్వామి,రాజు,గోరేటి చెన్నయ్య,రామచంద్రయ్య వేణుగోపాల్,శివ రాము కోడిగంటి,ఆంజనేయులు సమతా సైనికుల సభ్యులు పెరుమాళ్ళ రామకృష్ణ ఇరుకుల శివ,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 96% పూర్తయిన కుటుంబ సర్వే

**-వసతి గృహాల ప్రత్యేక అధికారుల నియామకం**
**-జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్**

నాగర్ కర్నూల్, నవంబర్ 24

జిల్లాలో కుటుంబ సర్వే 95% పూర్తయిందని,డేటా ఎంట్రీ పకడ్బందీ గా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ దావత్ సంతోష్, అదనపు కలెక్టర్ దేవా సహాయం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉప ముఖ్యమంత్రి కి వివరిస్తూ నాగర్ కర్నూలు జిల్లాలో చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులగణన సర్వే 96% పూర్తయిందని సర్వేలో జిల్లాలో మొత్తం 2,50,596 నివాసాలు గుర్తించగా శనివారం వరకు 2,39,321 (96%) నివాసాలలో సర్వే పూర్తి చేసినట్లు కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉప ముఖ్యమంత్రి కి వివరించారు.రానున్న రెండు రోజుల్లో 100% సర్వేను పూర్తి చేయడం జరుగుతుందని,ఇతర ప్రాంతాలకు వెళ్లి ఇంటికి తాళం వేసిన కుటుంబాలకు సమాచారం అందించి వారి కుటుంబ సభ్యులతో వివరాలను కనుక్కొని సర్వే ప్రక్రియ పూర్తి చేస్తామని కలెక్టర్ వెల్లడించారు.సర్వే పూర్తయిన కుటుంబాలకు సంబంధించిన వివరాల కంప్యూటర్వీకరణ ప్రక్రియను సజావుగా సాగేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అందుకు కావలసిన అన్ని ఏర్పాట్లపై శనివారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు.అదేవిధంగా



జిల్లావ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలలు వసతి గృహానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందని ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో విద్యార్థులకు కావలసిన సదుపాయాలతో పాటు మెనూ ప్రకారం భోజనం, అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో పాటు ప్రతి వారంలో రెండుసార్లు పాఠశాలలు,గురుకుల పాఠశాలలు,హాస్టళ్లకు తమతో పాటు అదనపు కలెక్టర్ సందర్శిస్తున్నట్లు కలెక్టర్ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు తెలిపారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని ఉప ముఖ్యమంత్రి కలెక్టర్ లకు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం అధికారులు పాల్గొన్నారు.

# గెట్ టుగెదర్ పార్టీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

పెద్ద శంకరంపేట్ జి .హెచ్ .ఎస్ .బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వముగా, అహ్లాదకరంగా సాగింది.పెద్ద శంకరంపేట్ మండలంలోని పూర్వ విద్యార్థులు పదవ తరగతి చదివిన 2005 %డ%2006విద్యార్థులంతా కలిసి నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో చిన్న నాటి జ్ఞాపకాల కలబోతలతో కార్యక్రమం సాగిన తీరు అపూర్వం. తమకు పాఠాలు బోధించిన గురువులతో సరదాగా అంత్యాక్షరి పాటలు పాడుతూ ఆనందంగా గడిపారు. 18 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చిన్న నాటి స్నేహితులమంతా కలిసి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని, మాకు పాఠాలు బోధించిన గురువులతో సరదాగ గడపడం మధురానుభూతిని కలిగించిందని, పుస్తకాలతో కుస్తీ పట్టిన రోజులు గుర్తుకు వచ్చాయని ఆత్మీయ సమ్మేళన నిర్వహించిన నరేష్ గౌడ్ రాంబాబు అశ్విన్ అనిల్ కుమార్ ఎండి సాజిత్ మహేష్ గౌడ్ అన్నారు.



సంవత్సరాల క్రితం చదివిన పాఠశాల విద్యార్థులు అంతా కలిసి మమ్మల్ని ఈ ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించడంతో కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని, విద్యార్థులతో కలిసి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకోవడం సంతోషాన్నిచ్చిందని అధ్యాపక బృందం ఆత్మీయ సమ్మేళన నిర్వాహకులను పాఠశాల ఉపాధ్యాయులు పి ఈ టి మధుసూదన్ రెడ్డి అభినందించారు.

# జిల్లా పరిషత్ హై స్కూల్ మూల మలుపు వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని తెలుసుకున్న

**-ఎసిపి పురుషోత్తం రెడ్డి రోడ్లు పరిశీలించారు**

రాయపోల్ నవంబర్ 24 ప్రజా జ్యోతి

గజ్వేల్ నుండి రామాయంపేట రహదారి రాయపోలు మండల కేంద్రంలో నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాలను అరికట్టే దిశగా గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, తొగుట సిఐ లతీఫ్, రాయపోల్ ఎస్సై రఘుపతితో ప్రమాదకరంగా ఉన్న రోడ్లను ఆదివారం ఆయన పరిశీలించారు. రాయపోలు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రమాదకరంగా ఉండి ఉదయం, సాయంత్రం పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు అనేక ఇబ్బందులు అలాగే దారి మధ్యలో వైన్స్ ఉండటం వల్ల విద్యార్థులు తిప్పలు తప్పడం లేదు ప్రతి నిత్యం జరుగుతున్నాయన్నారు. ఇక ముందు ప్రమాదాలు జరగకుండా చూడాలని పేర్కొన్నారు. అనంతరం గజ్వేల్ నుండి చేగుంట రహదారి వడ్డేపల్లి గుర్రాల సోఫా మూలమలుపు వద్ద గత కొన్ని నెలల క్రితం మాచినపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు చిన్న వయసులోనే మృతి చెందడం చాలా బాధాకరం. అలాగే ఇటీవల ఐదు




రోజుల క్రితం నిజాంబాద్ కు చెందిన వ్యక్తి ఆటో మూలమలుపు వద్ద అదుపుతప్పి చెట్టు ఢీకొని మృతి చెందారు. ఎలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు అధికారులను, రాజకీయ నాయకులను, పోలీసులను వేడుకుంటున్నారు.

# గుంతల మయంగా మారిన రోడ్డు

**-పట్టించుకోని అధికారులు**



శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్24

శివ్వంపేట మండలం సికింద్లపూర్ గ్రామ శివారులో వెలసిన శ్రీ స్వయంభు లక్ష్మీ నరసింహా స్వామి వారి ఆలయనికి వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారింది.గుంతలుగా మారిన రోడ్డుతో స్థానిక వాహన దారులు,ఆలయానికి వచ్చేభక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు,ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు.

# సంక్షేమ పథకాల ప్రచార బాధ్యతలు అప్పగించడం గర్వకారణం

**-సాంస్కృతిక సారథి రాష్ట్ర నాయకులు కళాంజలి రాజేష్**




సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రచార బాధ్యతలను తమకు అప్పగించడం గర్వకారణమని తెలంగాణ సాంస్కృతిక సారథి నాయకులు కళాంజలి రాజేష్ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా సిద్దిపేట పాత బస్టాండ్ వద్ద జిల్లా సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో కళాయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అమలుపరుస్తున్న ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి పథకాలపై తమ ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈనెల 19 నుండి వచ్చేనెల 7 వరకు గ్రామ గ్రామాన తిరిగి ప్రభుత్వ పథకాలను ప్రచారం చేస్తామన్నారు. గడిచిన సంవత్సరకాలంలో ఎన్నో నూతన ఆవిష్కరణలు చేస్తూ ప్రజా సంక్షేమంలో తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేస్తుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సమగ్ర కుటుంబ సర్వేలో అందరూ పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న డిజిటల్ కార్డు పొందాలని సూచించారు. రానున్న కాలంలోనే ఈ డిజిటల్ కార్డు ద్వారానే ప్రభుత్వ సంక్షేమం అందుతుందని ఎవరు నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు యాదగిరి, భాస్కర్, త్రిశేకర్, నర్సింలు, కన్నా,మంజుల రాజమణి పలువురు పాల్గొన్నారు.

# ప్రాథమిక విద్య నిర్వీర్యానికి ప్రభుత్వ అనాలోచిత చర్యలు

**-తపస్ రాష్ట్ర కార్యదర్శి నవాత్ సురేష్**

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :**

ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేస్తుందని, ప్రభుత్వ చర్యలతో ప్రాథమిక పాఠశాలలో ఉన్న విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల వైపు పోయే విధంగా ఉన్నారని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర కార్యదర్శి నవాత్ సురేష్ అన్నారు. స్థానిక వివిఆర్ ఫంక్షన్ హాల్లో జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను ప్రభుత్వం గత నెల రోజులుగా సర్వే పేరుతో పాఠశాలకు దూరం చేసిందని, దీనితో విద్యార్థుల అభ్యసనపై తీవ్ర ప్రభావం పడిందని అన్నారు. ప్రభుత్వం ఆదేశాలు లేకున్నా కొంతమంది అధికారులు డాటా ఎంట్రీ విధులు కూడా ఉపాధ్యాయులే నిర్వహించాలని ఉపాధ్యాయులపై ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ గణాంక శాఖ నిర్వహించాల్సిన విధులు ఉపాధ్యాయులపై రుద్దడం సరికాదని, దీనివల్ల ప్రభుత్వ పాఠశాలలో మూతపడే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు ప్రైవేటు బాట పట్టే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రయత్నం చేస్తుంటే, ప్రభుత్వం వారిని బోధనేతర విధులకు వినియోగిస్తూ పేద విద్యార్థుల బోధన అభ్యసన ప్రక్రియ కుంటుపడే చర్యలు తీసుకుంటుందని అన్నారు. సెలవు దినాలలో కూడా ఉపాధ్యాయులు కుల గణన సర్వేలో పాల్గొని ప్రభుత్వం ఇచ్చిన విధులు సక్రమంగా నిర్వర్తిస్తున్నారని, వారికి వెంటనే గౌరవ వేతనం సీసీఎల్ లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనాకర్ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు మహేందర్ రెడ్డి, జిల్లా బాధ్యులు శశి కుమార్, శ్రీనివాస్, కుమార్, స్వామి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కిష్టారెడ్డి, శ్రీకాంత్, రమేష్, చంద్రమౌళి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పథకాలు అమలు చేతకాక సర్వేలతో ప్రభుత్వం కాలయాపన

**-బిజెపి మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి ఏనుగు సుదర్శన్ రెడ్డి**



**ఘట్కేసర్, నవంబర్ 24 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ, ఆర్థిక, కులగణన సర్వేలో భాగంగా తమ ఇంటికి వచ్చిన అధికారి అడిగిన వివరాలను ఆదివారం బిజెపి మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి ఏనుగు సుదర్శన్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ సర్వేలో బాధ్యత గల పౌరుడిగా వారు అడిగిన వివరాలు ఇచ్చి సహకరించడం జరిగిందన్నారు. కానీ ఆ సమాచారాన్ని చిత్తశుద్ధితో క్రోడీకరించి ప్రజలకు మేలు చేకూర్చే విధంగా ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు ఉపయోగించి తెలంగాణ రాష్ట్ర ఉన్నతికి తోడ్పడాలే తప్ప గత కేసీఆర్ ప్రభుత్వం అల్పబుద్ధితో సమాచారాన్ని పూర్తిగా సొంత పార్టీ అవసరాలకు అనుగుణంగా ఉపయోగించి స్వార్థ రాజకీయాలకు ఉపయోగిస్తే మాత్రం సీఎం రేవంత్ రెడ్డి చరిత్ర హీనులుగా మిగిలిపోతారని అన్నారు.

# అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

**– జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు**



**జహీరాబాద్, నవంబర్ 24( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఆదివారం పస్తపూర్ గ్రామంలోని అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో రామకృష్ణ రెడ్డి స్వామి వారి అధ్వర్యంలో , రవీందర్ రెడ్డి స్వామి 18వ మహా పడి పూజ సందర్భంగా నిర్వహించిన పడి పూజ కార్యక్రమానికి హాజరై స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న శాసన సభ్యులు మాణిక్ రావు సీనియర్ నాయకులు నామ రవికిరణ్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, పుర్షోత్తం రెడ్డి, రాజ రమేష్, అమిత్ కుమార్ నాగరాజ్, నరేష్ రెడ్డి, తదితరులు. గతంలో జహీరాబాద్ అయ్యప్ప స్వామి ఆలయం లో భక్తుల సౌకర్యార్థం, ఆలయ కమిటీ వారి విజ్ఞప్తి మేరకు, రూ.15 లక్షల నిధులను మంజూరు చేసిన మాజి రాష్ట్ర మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు కి శాసన సభ్యులు కోనింటి మాణిక్ రావు కి ఆలయ కమిటీ వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని స్థానిక ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నీల రాజేశ్వర్, కమిటీ సభ్యులు, గురు స్వాములు, స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాలుగొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ దొంగలను చాకచక్యంగా పట్టుకున్న రాయపోల్ పోలీసులు

**-సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో నిందితులపై కేసులు**

**-నలుగురు నిందితులు రిమాండ్ కు తరలింపు**

**-గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి**

**రాయపోల్ నవంబర్ 24 ప్రజా జ్యోతి**




గత కొద్ది రోజులుగా ట్రాన్స్ఫార్మర్ కాయిల్స్ , ఆయిల్ దొంగతనం చేస్తూ సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదైన కరుడుగట్టిన నలుగురు అంతర్రాష్ట్ర దొంగలను రాయపోల్ పోలీసులు చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ తరలించడం జరిగిందని గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆదివారం రాయపోల్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ పోలీసులు రామారం గ్రామ శివారులో ఉదయం తెల్లవారుజామున 4:00 గంటల సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నలుగురు వ్యక్తులు కారులో వచ్చి అనుమానాస్పదంగా తిరుగుతుండగా వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టగా గ్రామాలకు దూరంగా వ్యవసాయ పొలాలు, రోడ్డు పక్కన ఉండే ట్రాన్స్ఫార్మర్ల నుంచి కాయిల్స్, ఆయిల్ దొంగతనం చేస్తారని నేరాలు ఒప్పుకోవడం జరిగింది. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టగా నిందితులు గతంలో బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు నేరాలు, గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు నేరాలు, రాయపోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు నేరాలు, కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు నేరాలు, జగదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు నేరాలు, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు నేరాలు, కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక నేరం, ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక నేరం నమోదయ్యాయి. ట్రాన్స్ ఫార్మర్ ధ్వంసం చేయడానికి గడ్డపార, పానాలు వారి కారులో లభించాయి. ఈ నలుగురు నిందితులపై గతంలో చేగుంట మండలం మైసపేట గ్రామ శివారులో ఉన్న చైతన్య ఇండస్ట్రీస్ వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ కాయిల్స్ దొంగతనం చేసిన కేసులో చేగుంట పోలీసులు అక్టోబర్ 3 న అరెస్టు చేసి జైలుకు పంపించగా అక్టోబర్ 11న జైలు నుంచి విడుదలయ్యారు. విడుదలైనప్పటి నుంచి మళ్లీ ఇదే దొంగతనం చేస్తున్నారు. ఇట్టి నేరాలలో దొంగిలించిన ఆయిల్ మరియు కాయిల్స్ ను పట్టణంలోని ఆదేశ్ అనే వ్యక్తికి అమ్ముతామని తెలిపారు. ప్రస్తుతం ఆదేశ్ పరారీలో ఉన్నారు. నలుగురు నిందితులు జెసిపి డ్రైవర్ లుగా పనిచేస్తూ ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నారు. నిందితులు హర్యానా రాష్ట్రం మేవాట్ జిల్లా బందాస్ మండల కేంద్రానికి చెందిన జుబేర్ ఖాన్, రాజస్థాన్ రాష్ట్రం భారత్ పూర్ జిల్లా జుర్హార గ్రామానికి చెందిన ఫజర్, రాజస్థాన్ రాష్ట్రం భరత్ పూర్ జిల్లా జుర్హార గ్రామానికి చెందిన జాహిద్, హర్యానా రాష్ట్రం ముఖాయి జిల్లా పల్వాల్ మండలం టొంక గ్రామానికి చెందిన ఇర్షద్. ఈ నలుగురు నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. నిందితుల వద్ద నుంచి ఒక కారు, నాలుగు మొబైల్ ఫోన్లు, ఒక గడ్డపార, రెండు పానాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే ఈ కేస్ ఛేదనలో కృషిచేసిన తొగుట సిఐ షేక్ లతీఫ్, రాయపోల్ ఎస్సై రఘుపతి, కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్, జగదేవపూర్ ఎస్సై చంద్రమోహన్, బేగంపేట ఏఎస్సై అమృత్, కుకునూరు పల్లి కానిస్టేబుల్ రమేష్, బేగంపేట కానిస్టేబుల్లు కనకరాజు, సత్యనారాయణ, రాయపోల్ కానిస్టేబుల్లు స్వామి,సోమయ్య, సిద్దిపేట ఐటి సెల్ శ్రీకాంత్ వీళ్లను సిద్దిపేట సిపి అనురాధ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు ప్రకటించారు. ఇదే తరహాలో నేర పరిశోధనలో నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొగుట సిఐ షేక్ లతీఫ్,రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి, బేగంపేట ఏఎస్ఐ అమృత్, పోలీస్ సిబ్బంది మధుసూదన్ రెడ్డి, స్వామి, సత్యనారాయణ, సోమయ్య, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన చక్రధర్ గౌడ్

**నంగునూర్ ప్రజాజ్యోతి:**

నంగునూరు మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన నెల్లూట్ల జనార్ధన్ గుండెపోటుతో ఇటీవల మృతి చెందరు. విషయం తెలుసుకున్న చెందిన కాంగ్రెస్ నాయకులు ఫార్మర్స్ ఫస్ట్ చైర్మన్ చక్రధర్ గౌడ్ ఆదివారం బాధిత కుటుంబానికి 10,000 వేల రూపాయల ఆర్థికసహాయం అందజేశారు. అయన వెంట నంగునూర్ మండల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోనెపల్లి శివప్రసాద్ గౌడ్, కార్యక్రమంలో నంగునూర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

